SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS:

ఆంధ్రపత్రిక

Regd: No H: 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 191

విజయవాడ, శుక్రవారం 15-10-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 8 పైసలు

కాశ్మీర్ పై శాస్త్రి అయూబ్‌ల మధ్య చర్చలకు అమెరికా యత్నం

ఉభయులు వాషింగ్టన్ దర్శించేట్లు చేయాలనిజాన్సన్‌ప్రభుత్వంపూనిక

ఆర్థిక సహాయం, పి. ఎల్. 480 ఒప్పందాల సంగతి తేలనిదే భారతప్రధాని బయలుదేరకపోవచ్చని న్యూఢిల్లీ వర్గాల వెల్లడి

న్యూయార్క్, అక్టోబరు 14:

ఇంతవరకూ కాశ్మీర్‌పై భారత్ - పాకిస్థాన్ మధ్య సంప్రదింపులు కొనసాగించి జేయాలనే ప్రయత్నాలు ఫలించకపోడంతో, అమెరికా ప్రభుత్వం యిప్పుడు ప్రధాని శాస్త్రిగారి, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను అమెరికాకు రప్పించి, అట్టి ప్రయత్నాలు కొనసాగించాలనే కృషిని తాత్కాలికంగా చేస్తున్నట్లు యిక్కడి పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

ప్రధాని శాస్త్రిగారి, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను వాషింగ్టన్ పంపక్షన యాత్రకు, ఆహ్వానించవ జేయాలనే కృషి దవుత్య మార్గాలలో సాగుతున్నట్లు యిక్కడి అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నదని పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నారు.

విశ్వసనీయ వర్గాల ద్వారా యింతకంటా దినపత్రికలు తెలుస్తున్నాయి: "సమితి సందర్భనార్థం ప్రధాని శాస్త్రి అమెరికాకు రావడం జాన్సన్‌టుండగా ఆ కార్యక్రమంలోనే వాషింగ్టన్ యాత్రను కూడా జోడించినట్లయితే ప్రధాని శాస్త్రి అధ్యక్షుడు జాన్సన్‌ల చర్చలకు అనువుగా ఉంటుందనీ, భారత ప్రభుత్వానికి అమెరికా సూచనలు చేస్తున్నది. అయితే యింత వరకూ యీ విషయంపై ఢిల్లీ అభిప్రాయమేదీ యిక్కడ తెలియ లేదు."

ఒక వేళ ప్రధాని శాస్త్రి యిక్కడకు రాదలచితే, అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో భారత— అమెరికాల సంబంధాలన్నీ చర్చలు జరపడానికి అంగీకరించినా పి. ఎల్. 480, ఇతర ఆర్థిక సహాయాల విషయంపై భారతదేశ స్థితి కాకుండా జాగ్రత్త పడే, అందుకు సమ్మతిస్తారు. ఆయన పి. ఎల్. 480, మున్నగు ఆర్థిక సహాయాలలో గల సమస్యలు పరిష్కారం కాకుండా అమెరికా యాత్రకు బయలుకోక పోవచ్చునని అభిజ్ఞ వర్గాల వారంటున్నారు.

భారత్ పాక్‌ల మధ్య యుద్ధ విరమణకు సెప్టెంబర్ 23న అంగీకారం కుదిరినప్పుడే అమెరికా ప్రభుత్వం, వాషింగ్టన్‌కు రావడం భారత మంత్రులు చర్చల సమస్యలు బయలు దేరితే బాగుంటుందేమో నని అభిప్రాయాన్ని కొన్ని సూచనల ద్వారా వ్యక్తం చేసింది. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ద్వారానే పై సూచన వ్యక్తమయింది కూడా.

అయితే యీ సూచనలను ఢిల్లీలో భారత ప్రభుత్వం, వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా అంతగా పట్టించుకోలేదని యిక్కడకు అందిన వర్తమానాలు తెలుపుతున్నాయి. భారత్ యిట్టి వైఖరి అవలంబించడానికి కారణం అమెరికన్ పాలకులు, రాజకీయ సమస్యలతో ఆయన ఆర్థిక సహాయ వ్యవహారాలను ముడి పెట్టాలని చూడటమే.

శ్రీ అయూబ్‌ఖాన్‌ను యిక్కడకు రప్పిస్తే శ్రీ శాస్త్రి కూడా రావల్సిన లక్ష్యం ఏర్పడుతుందని ఉద్దేశంతో అమెరికా పాక్ అధ్యక్షుని వాషింగ్టన్‌కు రప్పించాలని కూడా ప్రయత్నాలు చేస్తున్నది.

భారత్ అమెరికా వైఖరి పట్ల చూపుతున్న గట్టి అభ్యంతరాలు, శ్రీ శాస్త్రి స్వయంగా చేస్తున్న కొన్ని ప్రకటనలు యిక్కడి అమెరికన్ పాలకుల వైఖరిని కొంత సరళం చేస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే ఇంకా యిప్పటికీ కూడా అమెరికన్ వర్గాలు భారత్‌కు, కాశ్మీర్ విషయంలో పరిష్కారానికై యత్నం చేయాలని కోరుతున్నట్లు తెలుస్తోంది.

"కాశ్మీర్ విషయానికి వెంటనే కాకుండా మాకు అక్కరలేదు. భారత్ లేదా పాకిస్థాన్‌కు వెంటనే మాకు అక్కరలేదు. దానిని మేము పరిష్కారంకానీ తీరాలి. అలా చేయకపోతే మేము కమ్యూనిస్టు చైనాను ప్రత్యామ్నాయం యిచ్చుకు వారితూరు." అన్నదే అమెరికా దోరణిగా కనబడుతున్నది.

అయితే యిక్కడి వర్గాలలో భారత్ రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రాక పట్ల ఆసక్తి హర్షము ప్రకటిత మవుతున్నది.

ఈ సంవత్సరం అమెరికాకు చర్చల నిమిత్తం భారత్ పాకిస్థాన్ నాయకు కొకపురూ వచ్చేటట్లయితే అందుకు అమెరికా ప్రభుత్వం హృదయ పూర్వక స్వాగతం పలుకుతుందని పై రెండు దేశాలకు జాన్సన్ ప్రభుత్వం యిటీవలనే తెలియ జేసినట్లు వాషింగ్టన్ వర్గాలు విన్న వెల్లడి చేశాయి.

చాలకాలం క్రితం ప్రధాని శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు అమెరికా ఆహ్వానాలు పంపించింది. దరిమిలా అవి ఆ ప్రభుత్వం ద్వారానే వారుంచి వేయబడ్డాయి.

ఇటీవల యీ మాసారంభంలో యీ రెండు దేశాల ప్రతినిధులను న్యూయార్క్‌లో కల్పుకుని చర్చలు జరుపుతూ శ్రీ టీన్ రస్క్ ప్రధాని శాస్త్రికి, పాక్ అధ్యక్షుడు అయూబ్‌కు ఆహ్వానాలు కొత్తగా అందచేశారని అభిజ్ఞవర్గాల వారు అన్నారు.

ఈ ప్రతిపాదనపై భారత్ పాకిస్థాన్ అభిప్రాయం యేమిటో తాము ఏ సమాచారమూ చెప్పలేము. అని ఆ వర్గాల వారు అన్నారు.

ఒక వేళ ఆరెండు దేశాల నాయకులు వాషింగ్టన్ రాకు చర్చలు జరుగుతే అంగీకరిస్తే ముఖ్యాంశము అమెరికా ఆ దేశాలకు యిచ్చే సహాయమే అవుతుంది. ఇటీవల సంఘర్షణా నంతరం ఈ రెండు దేశాలకు అమెరికా సైనిక సహాయం నిలిపి వేసింది. భవిష్యత్‌లో కూడా యీ "సహాయం" విషయంలో సరిగ్గా పరిశీలించే అవకాశాలను కూడా అమెరికా వెల్లడి చేసింది.

పోతే అమెరికా ప్రభుత్వం యీ రెండు దేశాల నాయకుల వాషింగ్టన్ యాత్రను వారిరువురి మధ్య రాజీ సంప్రదింపులకు గాను వినియోగించే అవకాశాలేమీ కాన రావడం లేదు.

అంతేగా అయితే సమితి అధ్యక్షతనోనే యీ నాయకులు యిరువురు ఒక ఒప్పందానికు రావాలనే ఒత్తిడిని వారిపై తేగల యత్నాలు మాత్రం అమెరికా చేయవచ్చును.

సమితి పరిశీలకుల ఖర్చు: మండలిలో చర్చ జరిగే సూచన

సమితి కార్యాలయం, అక్టోబరు 14: భారత్, పాకిస్థాన్ దేశాలలోగల సమితి పరిశీలక బృందాలకు అవసరమైన ద్రవ్యం, యితర విషయాలను పరిశీలించేందుకు భద్రతామండలి త్వరలో సమావేశం జరుపుగలదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ విషయమై అగ్రరాజ్యాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడింది.

మామూలు బడ్జెటుద్వారా యీ సంస్థకు ద్రవ్యాన్ని సమకూర్చుకునే విధానాన్ని అనుసరిస్తున్న ప్రధాన కార్యదర్శి ఊథాంట్‌ను బ్రిటన్, అమెరికా దేశాలు బలపరుస్తున్నవి. ఫ్రాన్స్, సోవియట్ యూనియన్‌లు వ్యతిరేకిస్తున్నాయి.

మండలి సమావేశమైనప్పుడు ప్రవేశపెట్టేందుకై బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు విడివిడిగా తీర్మానాలు రూపొందించుకొంటున్నాయి. సమితి ప్రధాన కార్యదర్శిని బ్రిటన్ తీర్మానం బలపరుస్తుంటే, రూపు బాధ్యత మండలి వహించాలని ఫ్రాన్స్ తీర్మానం కోరుతున్నది.

ఈపరి మండలి సమావేశమైతే, నాల్గు రాజ్యాల సంఘం ఏర్పరచాలని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో ప్రతిపాదించవచ్చు. దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఇట్టి సంఘంలో తాము పనిచేయజాలమని ఫ్రాన్స్, సోవియట్ యూనియన్‌లు యిది వరకే స్పష్టం చేసినవి.

—:o:—

న్యూయార్క్, అక్టోబరు 14: కాశ్మీరు సమస్యపై తాము యుద్ధానికి దిగబోమని 1959లో భారత, పాకిస్థాన్ దేశాలు తమకు వాగ్దానం చేశాయని హామీ అధ్యక్షుడు జనరల్ బసెన్‌హోవర్ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.



మధ్యజావాలో పోరాటం

కమ్యూనిస్టునాయకుని ఆధ్వర్యం ఇండోనేసియా పత్రిక వెల్లడి

జకార్తా, అక్టోబర్ 14

ఇండోనేసియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ డి. ఎన్ అయిదిత్ మధ్యజావాలో సైన్యాన్ని ప్రతిఘటించి పోరాడుతున్నట్లు నేడు ఇండోనేసియా రక్షణదళాల వార్తాపత్రిక తెలియజేసింది.

30 లక్షల మంది సభ్యులగల ఇండోనేసియా కమ్యూనిస్టు పార్టీకి శ్రీ అయిదిత్ నాయకుడు. ఆయన అక్టోబర్ 2 వ తేదీన మధ్య జావాలోని జోగ్ జకర్తా నగరంలో వెళ్లారని, ఇప్పుడు పార్టీ సభ్యులను అక్రమంగా కలుసుకుంటున్నారని ఆ పత్రిక పేర్కొన్నది.

వైమానిక దళం కమాండర్ వైస్ అడ్మిరల్ ఉమర్ ధనిలో కలసి శ్రీ అయిదిత్ నివాసం గలానికి చెందిన నివాసంలో జోగ్ జకర్తా వెళ్లినట్లు ఆ పత్రిక వివరించింది.

శ్రీ కామరాజ్‌తో సాదిక్ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కలుసుకున్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించి, పాక్ దుండగులను నిర్మూలించడానికి తీసుకొంటున్న చర్యలను గురించి శ్రీ సాదిక్ కాంగ్రెస్ అధ్యక్షునికి తెలియజేశారు.

ముఖ్యమంత్రినూతననివాసం

హైదరాబాద్, అక్టోబరు 14: తమ నూతన నివాసమైన "ఆనంద నిలయం" లోనికి ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానంద రెడ్డి అక్టోబరు 15 న తరలివెడతారు. ఈ నివాసం బేగంపేటలో ఉన్నది.

ఆయన పెట్రోమాక్స్ నెంబర్లు (34946, 32886) లతో మారు ఉండును.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడే ప్రమాదం

మాచ్‌కండ్, జాలాపుట్ ప్రాంతాలలో వర్షాభావం: విద్యుదుత్పాదన తగ్గేస్థితి

(స్వకీయ విలేఖరి) విశాఖపట్టణం, అక్టోబరు 14:

శరత్కాలపు ఋతుపవనములద్వారా వచ్చే వారంపదిరోజులలో భారీవర్షం కురవనట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఇవ్వదలచనుకుంటున్న దానికంటె ఎక్కువగా విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడే సూచనలు కానవస్తున్నాయి.

మాచ్‌కండ్, జలాపుట్ పుల్లింపు దాముల ప్రవాహక ప్రాంతాలలో ఈ ఏడాది ఇంతవరకు 38 నుంచి 40 అంగుళాల వర్షం మాత్రమే కురిసింది. నదీలోయలోని నీరు అంతా త్వరగా ఆవిరి అయిపోతున్నది. మాచ్‌కండ్ నది నుంచి భారీ ఎత్తున్న ధార పడడానికి ఒక్కసారిగా 20 దుక్కుల వర్షం పడవలసిన అవసరం ఉంది.

ఆ ప్రాంతంలో ఏటా 110 అంగుళాల వరకు వర్షం కురిసేదని, అది ఇప్పుడు తగ్గుతున్నదని విద్యుదుత్పాదశాఖ అధికారులు 'ఆంధ్రపత్రిక' విలేఖరికి చెప్పారు. జాలాపుట్, మాచ్‌కండ్ చుట్టు పట్ల ప్రదేశాలు పూర్తిగా అటవీ ప్రాంతం. మాచ్‌కండ్ నదితో బురద పెరుగుతున్నది. బురద నివారించేందుకు తీసుకునే చర్యలు చెప్పుకోతగినట్లుగాలేవు. మాచ్‌కండ్ నది ఒడనదులపై ఆధారపడి ఉంది. ఉపనదులన్నీ ఇప్పుడు ఎండి పోయి ఉన్నాయి.

మైసూరునుంచి ఆంధ్రకు విద్యుత్ సరఫరా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14: ఆంధ్రప్రదేశ్‌కు 40 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకు మైసూరు ప్రభుత్వం అంగీకరించినట్లు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు. అయితే వారు ఈ విద్యుచ్ఛక్తిని మనకు విక్రయించేందుకు భరం పట్టే విషయంలో కొంత యిబ్బంది ఉన్నదని, ఈ విషయం ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ థాకర్ నిర్ణయానికి విడిచి

(మిగతా 5 వ పేజీలో)

ఆరోగ్యంకోసం క్రిమి, కీటక భక్షణ

విన్నిపెగ్, అక్టోబర్ 14: దేహదారుఢ్యంకోసం మనుషులు పురుగులను ఎక్కువగా భక్షించాలని, ఇక్కడి వ్యవసాయ పరిశోధనా కేంద్రంలోని రసాయన శాస్త్రవేత్త శ్రీ బెన్‌బెర్క్ చెప్పారు.

ఒక ఎకరం భూమిలో లేగదూడల మాంసంలోఉండే మాంసకృత్తులకన్నా ఎక్కువ మాంసకృత్తులను ఇవ్వగల పురుగులను పెంచవచ్చు. పుష్టిలో ఉన్న అరులక్షం రకాల పురుగులు, ఆహారంగానో, మందుగానో వినియోగపడతాయి. అయితే ఈ మాంసకృత్తుల్ని సంపాదించడం ఎలాగన్నదే సమస్య.

ఆసియా, ఆఫ్రికాదేశాలలో ప్రజలు పట్టుపురుగులను, గొంగళి పురుగులను, మిడతలను, గొల్లభామలను, కుమ్మరి పురుగులను, - భక్షిస్తారని, వారిని ఉత్తర అమెరికన్లు అనుసరించాలని, బ్రిటన్ చెప్పారు.

లాహోర్ రంగంలో పాక్ సేనల కాల్పులు

భారతదళాల ఎదురు కాల్పులు: అయిదుగురు శత్రు సైనికుల వధ

న్యూఢిల్లీ, అక్టోబరు 14:

లాహోర్ రంగంలో పాక్ సేనలు మన దళాలపై కాల్పులు కొనసాగించినట్లును, సియాల్‌కోటురంగంలోగత 24 గంటలలోను శత్రువు తన సైనిక పటిష్టతను అధికం చేసుకొంటున్నట్లు వార్తలు అందుతున్నాయి.

ఇచోగిల్ కాలువకు పశ్చిమ భాగంనుండి పాక్ దళాలు బుర్కి వాలుగు వైపుల్ల దక్షిణాగల ప్రాంతంపై కాల్పులు కొనసాగించినట్లు యిక్కడికి అందిన వార్తలు బట్టి తెలుస్తున్నది.

మన దళాలు తిరిగి కాల్పులు కొనసాగించగా శత్రు సేనలో అయిదుమంది వధింపబడ్డారు. ఇద్దరు గాయపడ్డారు. మనవేపు నష్టం సంభవించలేదు.

పాక్ సేనలు తుపాకులతోను, టాంకులతోనూ, మధ్యరకపు మరుపాకులతోను సైఫూన్ ప్రాంతంలో గల మన దళాలపై కాల్పులు జరిపాయి.

సియాల్‌కోటురంగంలో పాక్ సేనలు తమ రక్షణ పటిష్టతను పెంపొందించుకొంటున్నట్లు కనబడింది. చిమదాకు వారు వ్యతిరేకగా కొన్ని వైపుల్ల దూరంలో శత్రు సేనలు తమ టాంకుల మందుగుండు సామగ్రి శిబిరాలు ఏర్పరుచుకొన్నప్పుడు, చిమదాకు వాయువ్యగా పాక్ సైనికులు అడ్డగు వచ్చినప్పుడు మన దళాలు పెట్రోలులు చేయగానే వారు వెళ్లి పోయారు.

ఈ ప్రాంతాలలో పాక్ దళాలు కాల్పుల విరమణ ఉల్లంఘించినట్లు భారత దేశం ఫిర్యాదు చేసింది.

అక్టోబరు 11 వ తేదీన టాంగ్‌ఘర్ సెక్టరులో భారత స్థానాలపై పాక్ దళాలు దాడి జరిపినప్పుడు 23 వ జాట్ రెజిమెంటు సైనికులు మొదలగు మన దళాలు పట్టుకొన్నారు. ఈ పోరాటంలో 80 మంది పాక్ సైనికులు హతులయ్యారు.

అక్టోబరు 12 వ తేదీన పోయిల్ ప్రాంతంలో మన దళాలలో తలబడినప్పుడు పాక్ దుండగులు యిద్దరు చనిపోయారు.

మెంధార్ రంగంలో అక్టోబరు 11 రాత్రివేళ పాక్ సేనలు భారత స్థానాలపై మోర్టారులతో కాల్పులు జరిపారు.

అతిక్రమణదారులు ఏరివేత కార్యక్రమంలో భారత దళాలు 37 రైఫిళ్లు ఏడు మెషిన్ రోడింగ్ తుపాకులు, 13 పిస్టల్ తుపాకులు, 11 జయోనెట్లు, కొంత మందు గుండుసామగ్రి దోచింది.

రాష్ట్రపతి దర్శించిన దేశాలలో భారత్‌పట్ల స్నేహంసానుభూతి

తనయాత్రఫలించిందనిరాధాకృష్ణన్ వివరణ

నాసర్‌తో చైనా విషయం చర్చించానని

రుమేనియా మధ్యవర్తిత్వ ప్రసక్తి తేలేదని వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: యుగోస్లావియా, చెకోస్లోవేకియా, రుమేనియా, ఇథియోపియా దేశాలలో పర్యటించి భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, నేటి ఉదయం యిక్కడకు తిరిగి వచ్చారు.

పాలం విమానాశ్రయంలో ఆయనకు మన రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి, కేంద్ర మంత్రులు, మొదలైన వారు హృదయపూర్వకమైన స్వాగతమిచ్చారు.

తాము సందర్శించిన దేశాల వారు భారత పట్ల గౌరవంతో, సానుభూతితో ఉన్నారని, అవి పర్యటన హాయిగా ముగిసిందని రాష్ట్రపతి పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ఆయా దేశ నాయకులతో తాము జరిపిన సంభాషణ ఫలితాలు, విడుదలైన సంయుక్త ప్రకటనలు తెలియ జేస్తాయని ఆయన అన్నారు.

వైరో విమానాశ్రయంలో శ్రీనగర్‌లో జరిపిన సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ, చైనా పాకిస్థాన్‌లో భారతకు వ్యతిరేకమైన చిక్కులను గురించి చర్చించానని ఆయన చెప్పారు.

చైనా భారత్ సరిహద్దు వివాదంలో మధ్య వర్తిత్వం నెరపటానికి రుమేనియా సంసిద్ధతను వ్యక్త పరిచిందన్న వార్తలను గురించి ప్రశ్నలకు జవాబిస్తూ, "వారు ఏర్పడిన అణుధార్మికపరిస్థితిని పరిశీలించి మమ్ము వారికాధికమైన అభిప్రాయం ఆమోదించలేదు. చైనాతోసహా అన్ని సమస్య కలిగింది.

లంతో మన దళాలలో తలబడినప్పుడు పాక్ దుండగులు యిద్దరు చనిపోయారు.

మెంధార్ రంగంలో అక్టోబరు 11 రాత్రివేళ పాక్ సేనలు భారత స్థానాలపై మోర్టారులతో కాల్పులు జరిపారు.

అతిక్రమణదారులు ఏరివేత కార్యక్రమంలో భారత దళాలు 37 రైఫిళ్లు ఏడు మెషిన్ రోడింగ్ తుపాకులు, 13 పిస్టల్ తుపాకులు, 11 జయోనెట్లు, కొంత మందు గుండుసామగ్రి దోచింది.

లు గురించి చర్చలు జరిపాము." అని రాష్ట్రపతి చెప్పారు.

చైనాను గురించి రుమేనియా అంచనా ఏమిటని అడుగగా. "రుమేనియా చైనాతో స్నేహంగా ఉంటున్నది." అని రాష్ట్రపతి అన్నారు. చైనా రాయబారులు అన్ని విందులకూ, అతిథేయి రాజ్యాలిచ్చినవేగాక, మన రాయబారు లిచ్చిన విందులకు కూడా, హాజరైనారని ఆయన చెప్పారు.

ఈ విషయం చైనా వైఖరిలో మెతకను సూచిస్తున్నదా అని ప్రశ్నించగా "నేనేమీ చెప్పను. కేవలం వాస్తవాలను వెల్లడించాను." అన్నారాయన.

యుగోస్లావియా అధ్యక్షులు టిటో యిప్పుడు కులసానున్నారని ఆయన చెప్పారు.

ఉదజని బాంబుల ఉత్పత్తికి చైనా ప్రయత్నాలు

టోక్యో, అక్టోబర్ 14: కమ్యూనిస్టు చైనా ఖాతరులు జరిపిన రెండు అణ్వస్త్ర పరీక్షలు ఉదజని బాంబుల తయారీకి ప్రాథమిక పద్ధతులు చేసినట్లు గానున్నదని.

అందు మందు నిన్న ఉదయం జరిగిన అణ్వస్త్ర సంఘటనలో ఇద్దరు తూర్పు పాకిస్థాన్ రైఫిల్ దళం సభ్యులు, అయిదుగురు ముజాహిదీన్‌లు మరణించారు.

నేటి ఉదయం నుంచి పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని.

జీప్ లాకనుమ వద్ద చైనీస్ సంచలనం

కందకాల త్రవ్వకానికై అడ్డుగోడ నిర్మాణం

గాంగ్‌టక్, అక్టోబర్ 14: సిక్కిం—టిబెట్ సరిహద్దులోని జీప్‌లా కనుమ ప్రాంతంలో చైనీస్ సైనికులు సంచరిస్తుండటం అమెరికన్ టెలివిజన్ ఫొటోగ్రాఫర్లు నిన్న చూశారు.

1400 గజాల పొడవున చైనీయులు గోడను నిర్మిస్తుండటం కనిపించింది. ఆ గోడలో అక్కడక్కడ దారికై ఖాళీలు వదలిపెట్టినట్లు కనిపించింది. ఈ గోడ సుమారు నాలుగు అడుగుల ఎత్తు ఉన్నది.

ఈ గోడచుట్టును చైనీస్ సైనికులు బహుశా కందకాలు త్రవ్వుకుండవచ్చునని భావించటం జరుగుతున్నది.

—:o:—

భుటాపూర్ వద్ద తూర్పు పాక్ దళాల కాల్పులు

ఇరువురు భారత్ పౌరులకుగాయాలు

కృష్ణనగర్, అక్టోబర్ 14: తూర్పు పాకిస్థాన్ రైఫిల్ దళాలు నిన్న రాత్రి పశ్చిమ బెంగాల్‌లోని నాదియా జిల్లాలో పెహార్పూర్ పోలీసుస్టేషన్ అదీనంలో గల సర్హద్ పంచ్ పూర్, భుటాపూర్ గ్రామాలపై భారీఎత్తున కాల్పులు జరిపినవని నేడిక్కడ అధికారయుతంగా వెలియవచ్చింది.

పశ్చిమ బెంగాల్ సరిహద్దు పోలీసులు తూర్పు పాకిస్థాన్ రైఫిల్ దళం కాల్పులను ప్రతిఘటించారు.

ఈ కాల్పుల సంఘటనలో భారత్‌వైపున ఇద్దరు పౌరులు గాయపడ్డారు.

అంతకు ముందు నిన్న ఉదయం జరిగిన కాల్పుల సంఘటనలో ఇద్దరు తూర్పు పాకిస్థాన్ రైఫిల్ దళం సభ్యులు, అయిదుగురు ముజాహిదీన్‌లు మరణించారు.

అధికాహారోత్పత్తికి శీఘ్ర పద్ధతులు

ముఖ్యమంత్రులకు కె.యల్.రావు సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 14: నీటివనరుల విస్తరణ ద్వారా ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో అధికోత్పత్తిసాధనకు అనుసరించవలసిన పద్ధతులను రాష్ట్ర ముఖ్యమంత్రులకు కేంద్ర మంత్రి డాక్టర్ కె. యల్ రావు సూచించారు.

నదులనుంచి ఇప్పుడు లభిస్తున్న నీటిని వినియోగించుకొని రెండవపంట పండించుటం, నిర్మాణ దశలలోవున్న ప్రాజెక్టులద్వారా లభించే నీటిని సద్వినియోగం చేసుకోగలిగే విధంగా కేంద్రీకరించి వినియోగించుట వల్ల లక్ష్యాన్ని సాధించగలమని ఆయన సూచించారు.

కేంద్ర నీటిమరులు, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ జరిపిన పరిశీలనలో, దేశంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 15 లక్షల ఎకరాల భూమిలో వెంటనే రెండవ పంట పండించవచ్చునని తేలింది.

నిర్మాణ దశలోవున్న ప్రాజెక్టులద్వారా లభించే నీటిని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావటంవల్ల, పరోక్షంగా పదిలక్షల ఎకరాల భూమికి రాబోవు రెండేళ్లలో నీరు లభించ చేయవచ్చు.

నాగార్జునసాగర్, గండక్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికావటంతో 60 లక్షల ఎకరాల భూమికి నీటి సౌకర్యం లభిస్తుంది.

విభిన్న రాష్ట్రాలను సంప్రదించి తక్షణమే అమలుజరపటానికి అనువైన కార్యక్రమాలను ఆ యా రాష్ట్రాల ప్రధాన ఇంజనీర్లతో సంప్రతించి రూపొందించవలసిందిగా కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సంఘం అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. చోప్రా, సభ్యులు శ్రీ డి. బి. ఆనంద్, శ్రీ ఎ. ఆర్. వెంకట్రామన్‌లను డాక్టర్ కె. యల్. రావు ఆదేశించారు.

ఈ కార్యక్రమాలు త్వరలో అమలు జరపటంలో రావలసిన జోక్యానికై కేంద్రాన్ని కోరవలసిందని కూడా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన సూచించారు.

—:o:—

ముగ్గురు శాస్త్రజ్ఞులకు నోబెల్ బహుమతి

స్టాక్‌హోమ్, అక్టోబర్ 14: పారిస్‌లోని పాస్టర్ ఇన్‌స్టిట్యూట్‌కుచెందిన ముగ్గురు శాస్త్రవేత్తలు వైద్యశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి పొందారు.

డాక్టర్ ఫ్రాంకోయిస్ జాకోబ్, డాక్టర్ ఆండ్రెవోల్, డాక్టర్ జాక్వస్ మొనాడ్‌లు ఈ బహుమతి పొందారు.

ఈ శాస్త్రజ్ఞులు కనుగొన్న సూత్రాలు వైద్యశాస్త్రం అభివృద్ధిలో సూత్రాధ్యయనానికి దారితీసాయి. వీరి ప్రయోగాలు క్యాన్సర్, క్షయవ్యాధి చికిత్సలో మంచి ఫలితాలు నిస్తాయి.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, అక్టోబర్ 14	
ప్రారంభం ధర	30.05
ముగింపు ధర	•

ప్రపంచ వ్యవసాయాభివృద్ధికి దశలవారీ పథకం అమలు

—శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

రోమ్, అక్టోబరు 14:

ప్రపంచవ్యాపితంగా వ్యవసాయాభివృద్ధికి ప్రపంచ ఆహారసంస్థ తలపెట్టిన ప్రణాళిక రెండుదశలలోవుండాలని భారత ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు సూచించారు

ఈ ప్రణాళిక ప్రథమదశ 1975 వరకు, చివరిదశ 1985 వరకు అమలు జరపాలని ఆయన చెప్పారు.

మొదటిదశలో ముఖ్యంగా—పశ్చిమాసియా దేశాలలో—యంత్రాలు, పశువుల నుంచి అధికంగా దున్నుతున్నందుకు సంబంధించిన పద్ధతుల ఫలితాలను నిచ్చే పథకాలపట్ల, పశువులు, వ్యవసాయానికి, యంత్రాలా ఉపయోగించి ఉత్పత్తి పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు.

తోటి భర్తీచేసుకొనేందుకు ఆహారధాన్యాలు నిల్వలు కొనసాగించడంద్వారానూ, పశువులు, వ్యవసాయ యంత్రాలపంటివాటి నిల్వలు మన కొనసాగించడంద్వారాను అభివృద్ధి చెందిన దేశాలు పశ్చిమాసియా దేశాలు ఈ తొలిదశలో మన సహకారం కొనసాగించాలని ఆయన చెప్పారు.

ఈ ప్రణాళికా ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ ఏర్పాటు చేసిన సలహా సంఘం సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

రాజధాని వార్తలు

హైదరాబాద్‌లో ప్రైవేట్ నర్సింగ్‌హోమ్

నెలకొల్పాలని ఐ ఎం. ఎ. సంకల్పం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12 : నగరంలో సహకార ప్రాతిపదికపై ప్రయివేటు నర్సింగ్ హోమ్‌ను నెలకొల్పేందుకు పథకం రూపొందించవలసిందిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

రాష్ట్రప్రభుత్వం చేసిన ఈ సూచనను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అంగీకరించినదని, నగరంలో త్వరలో వంద పడకలతో ప్రయివేటు నర్సింగ్‌హోమ్ నెలకొనగలదని ఆరోగ్యశాఖ అధికారి ఒకరు "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి చెప్పారు.

ప్రారంభదశలో బుణాలరూపంలో ప్రభుత్వం తగుసహాయం చేస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో రద్దీ తగ్గించడానికి, ప్రయివేటు నర్సింగ్‌హోమ్స్‌లో వైద్యచికిత్స చేయించుకునే ఆర్థికస్తోమతగలవారికి సహకరించేందుకు ఈ చర్య అవసరమని ప్రభుత్వం భావించింది.

సైన్యంలో చేరే వైద్యులకు అదనపు సౌకర్యాల కల్పన

రాష్ట్రప్రభుత్వం పథకం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 13 : సైనిక వైద్యదళంలో చేరదలచిన వైద్యశాస్త్ర పట్టభద్రులకు హెచ్చుసౌకర్యాలు కల్పించే పథకాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. 1962 లో చైనా దురాక్రమణ సమయంలో ప్రవేశపెట్టిన విధానాలను, సౌకర్యాలన్నింటిని ఇపుడు పునరుద్ధరిస్తారు.

సైనిక వైద్యదళంలోచేరి తిరిగివచ్చిన వారికోసం రాష్ట్రంలోని వైద్యసంస్థలలో ఖాళీగావున్న సదవులన్నింటిని ప్రభుత్వం కేటాయిస్తుందని, వైద్యంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్‌కోర్సులో 25 శాతం సీట్లను సైన్యంలో చేరేవారికోసం కేటాయిస్తారని వైద్యశాఖ ఉన్నతాధికారి ఒకరు "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి చెప్పారు.

సైన్యంలోచేరే వైద్యులకు నెలసరి జీతంతోపాటు అదనంగా నెలకు 250 రూపాయల కుటుంబభత్యం ఇస్తారని, సైనిక వైద్యదళంలో చేరేవారి ఇంక్రిమెంట్లు కూడా రాష్ట్రప్రభుత్వం పెంచుతున్నదని ఆయన తెలిపారు.

సైనిక వైద్యదళంలో చేరేందుకు ముందుకువస్తున్న వైద్యులెవ్వరు అంత ప్రోత్సాహకరంగా లేదని, ఎందరికో ఉద్యోగం అని స్టెంట్ సర్జన్లు, ఎనిమిది మంది హౌస్‌సర్జన్లు, 30 మంది మెడిసిన్‌కోర్సు చివరిసంవత్సరం విద్యార్థులను సైనిక వైద్యదళానికి సెలక్షన్ చేసుకోవడం జరిగిం దన్నారు. వర్సల విషయం కొంత ప్రోత్సాహకరంగా వున్నదని, ఇంత వరకు 20 మంది సెలక్షన్ చేయడం జరిగిందని చెప్పారు.

భాసిన్‌లపై వాహనాల పన్ను నిలుపుదల

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుచే తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 10: ఆటోమాటిక్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి భాసిన్ పై మోటారు వాహనాల పన్ను విధించకుండా నిలుపుదల చేయవలసినదిగా రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు అథారిటికార్యదర్శి నల్గొండ రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్‌లకు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్మోహన రెడ్డి తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వు జారీ చేశారు.

ఆటోమాటిక్ మాన్యుఫాక్చరర్స్ కంపెనీ పెద్ద దాళాలు చేయబడిన రిట్ దరఖాస్తులో తమ కంపెనీవారు మద్రాసు ఆశోక్ లేల్యాండ్ నుంచి "కావెట్" భాసిన్‌లను పెక్కు సంవత్సరాలక్రింద ఎట్టి యిబ్బంది లేకుండా తెచ్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. అయితే గతనెల 27 వ తేదీన తాత్కాలిక రిజిస్ట్రేషన్ అయిన 9 భాసిన్ వాహనాల పన్ను చెల్లించని కారణంపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సూర్యాపేటపద్దన్ స్థాపించి స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాలలో వినియోగించే మోటార్ వాహనాలపైన మాత్రమే మోటార్ వాహనాల పన్ను విధించాలని జడి చేసినట్లయితే భాసిన్‌కు ఉపయోగం లేదని కూడా అర్జీదారులు వాదించారు.

హైదరాబాద్, అక్టోబర్ 14 : మెదక్ జిల్లా రామాయంపేటలో విద్యుచ్ఛక్తి ప్రసారానికి ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సందర్భంలో జరిగే సభకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ జె.వి. సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి రత్నమ్మ (ఎం.ఎల్.ఎ.) ప్రసంగిస్తారు.

ప్రకటన

సత్యకళా నికేతన్ (రిజిస్టర్డ్), విజయవాడ. మా సంస్థచే నిర్వహింపబడిన సాంఘికనాటక రచనా పోటీలో శ్రీ ఒంటిమిల్ల సిద్ధేశ్వర్‌గారిచే రచింపబడిన "ఆరాధన" ఉత్తమ నాటకముగా ఎన్నికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. మాకు ప్రోత్సాహమిచ్చి సహకరించినరచయితలందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ద్రాక్షారామ గ్రామ పంచాయితి

టెండరు నోటీసు

ద్రాక్షారామ గ్రామపంచాయితి ఏరియాలోని ఇండ్లకు నెంబరింగు ప్లేట్లు సప్లై చేయుటకు సీలువేసిన టెండర్లు తి. 27–10–65 వ తేదీ మధ్యాహ్నం గం 3–30 ల వరకు ఈ దిగువ సంతకము కలవారిచే తీసుకొనబడును డిపాజిట్ రు 20 లు చెల్లించువారెవరు ఇతర విషయములు ఆఫీసువేళలకాలములో తెలుసుకొనవచ్చును

ద్రాక్షారామ } ఎం ఎస్ సోమ యాజులు,
11 10 65 } స్పెషల్ ఆఫీసర్

చర్మవ్యాధులచే బాధపడుచున్నవారికి ముఖ్య ఎనౌంస్

మా ప్రధాన వైద్యులు

డా॥ శంకరనారాయణన్ B A BL

ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మ వ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు తామర తెల్లమచ్చలు చిడుము, సవాయి వగైరా వ్యాధులుగలవారు వీరిని సంప్రదించి ఔషధములు పుచ్చుకొనండి.

గుంటూరు: 15 అక్టోబరు ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్ సమీపం; విజయవాడ: 16, 17 అక్టోబరు మాడిరన్‌కేఫ్, సామరాంగం హౌస్. మచిలీపట్నం: 18 అక్టోబరు: ఇందిరాభవన్ హోటల్; తాడేపల్లిగూడెం: 19 అక్టోబరు: శాంతినివాస్ (రైల్వేస్టేషన్ సమీపం)

ANANDA VAIDYA A AI, PALNI (S.I.

ఆ కచ్చేరీ మీరు వినక పోయారా

ఆలిండియా రేడియోలో షెడ్యూలయిన కార్యక్రమాలు అప్పుడు ఎన్నడూ తారుమారు కావు. ఏమంటే అవి ఎందుగనే టేప్‌రికార్డర్లు మీద రికార్డు అయ్యి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌చే తయారు చెయ్యబడిన టేప్‌డెక్‌లమీద ప్లేబాక్ చెయ్యబడుతాయి.

ఇంకను, భారత్ ఎలక్ట్రానిక్స్ ఆలిండియా రేడియోకు బ్రాడ్‌కాస్ట్ ట్రాన్సమిటర్లు, డి వర్సిటీ రిసీవర్లు, మానిటరింగ్ మరియు జనరల్ పర్పస్ ఆంప్లిఫయర్లు, ప్రీఆంప్లిఫయర్లు, డిస్కుకట్ సోల్డరింగ్ పరికరాలను, మీటర్ యోకు వాట్సులను, ట్రాన్సిస్టర్లను సప్లయి చేస్తుంది.

జాతీయోక్క అవసరాలకు అయత్న పరచబడినది.

భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్,
జిల్లా ఆఫీసు: జలహళ్ళి—బెంగుళూరు.

విజయవాడ వార్తలు

దేశరక్షణ నిధికి పేదల కానుక

ప్రతిరోజు ప్రతియింటా 1 పైసా యివ్వాలని సదాలక్ష్మి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 13 : కొండుబల్లి గ్రామంలోని ఎరుకలవారు దేశరక్షణ నిధికి రు. 10 లు సమర్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఈ ఉదయం కొండుబల్లిగ్రామ ఎరుకుల సమావేశంలో ప్రసంగించినప్పుడు వారు తమ దేశభక్తిని ప్రదర్శించారు. వారి దేశభక్తి అమూల్యమని సదాలక్ష్మి ప్రశంసించారు. వైజయంతి పంచాయితీ సమితి ఉపాధ్యక్షులు మోహనరావు స్వాగతం పలికారు.

శ్రీమతి సదాలక్ష్మి ఇక్కడికి నిన్న మధ్యాహ్నం వచ్చి నెంటనే బయలుదేరి పోరంకి గ్రామంలోని 'మగాలిని' కాలనీని సందర్శించారు. కంకిపాడు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పల్లూరి పూర్ణచంద్రరావు స్వాగతం ఇచ్చారు. సుగంధీలను దుస్తులు మార్చుకోవాలని శ్రీమతి సదాలక్ష్మి సూచించి దేశరక్షణ కార్యక్రమంలో భాగ్యవంతులేకాక, బీదలుకూడా పాల్గొనాలని అందుకు నాలుగు ప్రతి గృహంలోను ఒక మట్టిపాత్ర పెట్టి అందులో ప్రతిరోజు ఒక పైసా వేయాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి సదాలక్ష్మితోపాటు శ్రీయుతులు గాలేటి వెంకటేశ్వరరావు (ఎం.ఎల్.ఎ.) సంఘ సేవకులు కె. ప్రకాశరావు, ఎరుకల నాయకులు వీరయ్య పర్యటనలో పాల్గొన్నారు. చిరసిద్ధారు శ్రీ కె. వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి శ్రీ పి.రాజారావుకూడ పర్యటనలో పాల్గొన్నారు.

విజయవాడలో సుంకతాడు అల్లుకొని జీవించే గుడిసెల వారి సంఘం వారు నిన్న ఇక్కడ సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మిని కలుసుకుని తాము 150 కుటుంబాల వారం యీ వృత్తివల్ల జీవిస్తూ నివాసానికి స్థలం లేక బాధ పడుతున్నామని అందువల్ల మాకు ఉచితంగా నివాస స్థలము వృత్తికి సంబంధించిన యిరత సౌకర్యము కలుగ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సంఘ అధ్యక్షులు శ్రీ షరీఫ్ ఐ. హుస్సేన్, కార్యదర్శి శ్రీ ఫిలిప్సు మంత్రిణికి పరిపూర్ణంగా విజ్ఞాపన సమర్పించారు. మరో పర్యాయం వచ్చి వారి పరిస్థితులు స్వయంగా చూచి విచారిస్తాం అని వాగ్దానం చేశారు.

రిక్షా కార్మికులందరికి లైసెన్సులు

పోలీసు అధికారులకు విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 11 : విజయవాడ రిక్షా కార్మికులు సుమారు 3000 మంది పెద్ద పూరేగింపుగా వెళ్లి పోలీసు అసిస్టెంటు కమిషనరు పెండింటు గారికి ఒక మెమొరాండం ధాఖలు చేశారు. విజయవాడలో రిక్షాలు త్రొక్కి జీవించే కార్మికులు 5000 మంది ఉన్నారని, అందులో 3800 మందికే లైసెన్సులు యిచ్చారని, మిగతా 1200 మందికి కూడ లైసెన్సులు యిప్పించాలని కోరారు. కార్మికులపై ట్రాఫిక్ కేసులు, లైసెన్సులు లేవని కేసులు పెట్టి విపరీతంగా జరిమానాలు విధిస్తున్నారని, రిక్షా యజమానులు కూడ తప్పనిసరి హెచ్చు అద్దె వసూలు చేస్తున్నారని తెలిపారు.

కార్మికులకు న్యాయం చేకూర్చుతామని పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు వాగ్దానము చేశారని పట్టణ రిక్షా వర్కర్ల యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ బాసాల సముద్రాలు తెలియ జేస్తున్నారు.

విజయవాడ, అక్టోబర్ 13 : విజయవాడ రిక్షా వోనర్సు అసోసియేషన్ తరపున దేశరక్షణ నిధికి రు 1116 —లు సంపబడింది. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పిళ్ళు నారాయణరావు, కార్యదర్శి స్వామిసెట్టి హనుమంతరావు యీ విషయమై శ్రద్ధవహించి డబ్బు వసూలు చేశారు.

వేద సభలు:సన్మానాలు

విజయవాడ, అక్టోబర్ 12: "సూర్యుడు తన సహస్ర కిరణాలతో ప్రపంచాన్నంతా ప్రకాశింపచేసినట్లు, వేద భాష్యకారుడు తన అనంత విజ్ఞానాన్ని ప్రపంచ నలుమూలలా ప్రసారం చేయాలి" అని ఆదివారం యిక్కడ శ్రీ కౌతాపూర్ణానందం గృహంలో జరిగిన వేదపండిత సన్మాన సభకు అధ్యక్షత వహించి శ్రీ తెన్నేటి విశ్వనాథం ఉద్ఘాటించారు. శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య సభను ప్రారంభించారు.

శ్రీ వేదాల వెంకట రామానుజస్వామి వేద ధర్మాన్ని ఉద్ధరించటానికి వేద విదులైన బ్రాహ్మణులే పూనుకోవాలని, అవసరమైన త్యాగాలు చేయటానికి కూడ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఆంధ్రదేశం నలుమూలల నుండి సుమారు 250 మంది వేదపండితులు యీ సభలో పాల్గొని సత్కారం పొందారు. సుమారు 6 వేల రూపాయలు సన్మానానికి శ్రీ కౌతా పూర్ణానంద ట్రస్టు తరపున శ్రీ పూర్ణానందం ఖర్చు చేశారు. శ్రీ మల్లాధి ఫణి భూషణరావు స్వాగతం పలికి, డా. కె. ఎల్. రావు సుండి వచ్చిన సందేశాన్ని చదివి వినిపించారు.

విజయవాడ పట్టణంలో ప్రప్రథమంగా ఇంద్ర కీలాద్రి పర్వతం వద్ద కనకదుర్గ ఆలయం మెట్లవద్ద నున్న శంకరమఠంలో నిరంతరికి సన్మానం జరిగింది. శ్రీయుతులు చల్లాకృష్ణమూర్తి, మళ్లెల శ్రీరామమూర్తి యీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కౌతా సూర్యనారాయణ ట్రస్టు తరపున జరిగిన సభను శ్రీయుతులు కౌతా మహోహరశర్మ, బులుసు సుబ్రహ్మణ్యం నిర్వహించారు.

శ్రీ లక్కాకుల వెంకటేశ్వర్లు గారి గృహంలో జరిగిన సభలో, శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించి కీ. శే. శ్రీ లక్కాకుల కృష్ణశాస్త్రి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ వెంకటేశ్వర్లు పండితులకు సన్మానం చేశారు. శ్రీయుతులు నూగంటి సూర్యనారాయణ, నూగంటి రామకృష్ణయ్య, జొన్న విత్తుల ఆంజనేయులు, మునిసుబ్రహ్మణ్యశాస్త్రి, మానికొండ కాశీ విశ్వనాథం, చీమకుర్తి గోవిందరామయ్య యింకా అనేక మంది గృహస్థులు వేద విద్యాసంబంధంగా ప్రబోధించారు.

సర్వరాయపురం వాస్తవ్యుల కళ్యాణ మంటపంలో వేద విద్యాసంబంధ సభ్యర్చించారు.

విజయవాడ ఖిల్లా మైదానంలో జరిగిన ప్రదర్శనలో ఇక్కడ ఏర్పాటు చేసిన ఫోటోలు చూస్తున్న ప్రజలు. ఇక్కడ వినోద ప్రదర్శనం ఏర్పాటు చేశారు. మంత్రి కార్యదర్శి శ్రీమతి గుడవాడ సీతామహాలక్ష్మి నివేదిక సమర్పిస్తున్నప్పుడు తీసిన ఈ ఫోటోలో వేదికపై సభాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీమతి అలివి మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారిని కూడా మీరవచ్చు.

దేశరక్షణ నిధికి ప్రజల విరాళాలు

విజయవాడ,అక్టోబర్14—హార్కెటింగు శాఖ అసిస్టెంటు డైరెక్టరు తమ కార్యాలయం సిబ్బంది సెప్టెంబరు నెల తాలూకు జీతంలో ఒకరోజు జీతం దేశరక్షణ నిధికి మొత్తం రు. 140 సమర్పించారు.

ప్రభేత్ ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గం యిక్కడ శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షతన సమావేశమై వివిధ జిల్లాలలోని ఉపాధ్యాయులందరు ఒకరోజు జీతాన్ని దేశరక్షణ నిధికి విరాళంగా ఇవ్వవలసిందిగా తీర్మానించారు. శ్రీయుతులు శింగరాజు రామకృష్ణయ్య, వి. విజయరామరాజు (ఎం. ఎల్. సీలు) ప్రసంగించారు.

విజయవాడలోని మార్వారి జైన్ సంఘం వారు రక్షణ నిధికి రు. 5151 సమర్పించినట్లు సంఘ అధ్యక్షులు శ్రీ చండ్‌మల్ జైన్ ప్రకటించారు.

జాతీయ సేవా సంఘం (హూడరన్ ఫౌండ్సు ఆసోసియేషన్ కృష్ణాలంకలో నీలు చేయబడిన నిధి పాత్రలో నిధి వసూలుచేసి మున్సిపల్ చైర్మన్ శ్రీ ఖుద్దూస్ సమక్షంలో ఆ పాత్ర తెరచారు. రు. 1657—39 సమకూరింది.

విజయవాడ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ సిబ్బంది తరపున రు. 239 దేశ రక్షణ నిధికి సమర్పించినట్లు కార్యదర్శి శ్రీ ఆడుసుమల్లి పూర్ణచంద్రరావు ప్రకటిస్తున్నారు.

గుడివాడ

స్థానిక శ్రీరామకృష్ణా టెంబరు డిపో భాగస్వామి శ్రీ వంకినేని సత్యనారాయణ ఆయన మిత్రులు కలసి జాతీయ రక్షణ నిధికి 1001 రూపాయలు ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పంపారు.

స్థానిక శారదానికేతన్ ఉపాధ్యాయులు శ్రీ వోరుగంటి సుబ్బారావు తమ విద్యార్థుల ద్వారా 70 రూపాయలు వసూలు చేసి కాశ్మీర్‌లోని దెబ్బతిన్న ప్రాంతాలలోని విద్యార్థుల సహాయార్థం కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్ సాదిక్‌కు పంపారు.

కైకలూరు

కైకలూరు తహసిల్దార్ శ్రీ జి. వి. శేషచలపతిరావు అధ్యక్షతన తాలూకా ఆఫీసు సిబ్బంది సమావేశమై జాతీయ రక్షణ నిధికి రెండవసారి ఒకరోజు జీతం యిచ్చుటకు నిర్ణయించి మొదటి దఫాగా 75 రూపాయలు కలెక్టరుకు పంపారు.

ఇటీవలజరిగిన కైకలూరు పంచాయితీసమితి సర్వ సభ్య సమావేశంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సైనికుల సహాయార్థం 10 వేల రూపాయలు విరాళము పంపడానికి నిర్ణయించారు. సమితి అధ్యక్షుడు శ్రీ నంబూరి వెంకట నరసింహరాజు విరాళం సేకరించి ఆ మొత్తాన్ని ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేశారు.

మార్కాపురం

స్థానిక మున్సిపల్ కార్యాలయం ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు శ్రీ సంబ్యాల్ మొహిద్దీన్ అధ్యక్షతన సమావేశమై ప్రతి ఉద్యోగి సెప్టెంబరు నెలలో ఒక రోజు వేతనం జాతీయ రక్షణ నిధికి సమర్పించుటకు తీర్మానించారు.

సంతమాగలూరు

పాకిస్తాన్ దురాక్రమణ దారులను ఎదుర్కొంటున్న మన జవానుల సహాయార్థం సంత మాగలూరు సమితి అధ్యక్షుడు, శ్రీ చింతా వీరయ్య, బి. డి. ఒ శ్రీ కె. సుబ్బారావు సమితి సభ్యులు సిబ్బంది ఈ నెల 12 తేదీన జరిగిన సమావేశంలో అప్పటికప్పుడు 1116 రూపాయలు సేకరించి జిల్లా కలెక్టరుకు అందజేశారు.

ఎండగండి

పశ్చిమ గోదావరి జిల్లా ఎండగండిలోని సర్దార్ దండునారాయణరాజు పరిషత్తు

రించారు. శ్రీ వెంకటేశ్వర్లు పండితులకు సన్మానం చేశారు. శ్రీయుతులు నూగంటి సూర్యనారాయణ, నూగంటి రామకృష్ణయ్య, జొన్న విత్తుల ఆంజనేయులు, మునిసుబ్రహ్మణ్యశాస్త్రి, మానికొండ కాశీ విశ్వనాథం, చీమకుర్తి గోవిందరామయ్య యింకా అనేక మంది గృహస్థులు వేద విద్యాసంబంధంగా ప్రబోధించారు.

సర్వరాయపురం వాస్తవ్యుల కళ్యాణ మంటపంలో వేద విద్యాసంబంధ సభ్యర్చించారు.

శ్రీ వి. సూర్యనారాయణ స్వదేశాగమనం

నాగార్జునసాగర్ కాల్వల చీఫ్ ఇంజనీర్

రాజమండ్రి, అక్టోబర్ 13 : నాగార్జునసాగర్ కాల్వల చీఫ్ ఇంజనీర్ శ్రీ వాసిరెడ్డి సూర్యనారాయణ, మూడు నెలలు అమెరికాలో పర్యటించి అక్కడ ప్రధాన కాల్వల నిర్మాణముల వ్యవస్థను పరిశీలించి ఈ నెల 8వ తేదీన తిరిగి నాగార్జునసాగర్ వచ్చారు.

ఈ మూడు నెలలోను ఆయన వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ కేంద్రం వారి యంటర్‌వెన్షన్ తరగతులకు హాజరయ్యారు. అనేక గోష్ఠులలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలలోని డాములు, విద్యుచ్ఛక్తి ఉత్పాదక నిర్మాణములు, వ్యవసాయ, ఆటవీ సంబంధిత లభ్యర్థి కేంద్రాలు, పుష్కల పరిశ్రమ లభ్యర్థి కేంద్రాలు, జలాశయాలు, మట్టి ప్రక్కకు యంత్రాలను శ్రీ సూర్యనారాయణ పరిశీలించారు.

తిరుగు ప్రయాణంలో శ్రీ సూర్యనారాయణ ఫ్రాంకుఫర్ట్, గెట్సెంబర్గ్, లండన్, పారిస్, జినీవా, రోమ్, కైరోలను సందర్శించారు. (స్వ.వి)

తెనాలి అఖిలపక్ష రక్షణ సంఘ సభ

ఎరువుల పంపిణీపై విమర్శ

తెనాలి, అక్టోబర్ 13—స్థానిక మునిసిపల్ కమిటీ బంగారా ఆవరణలో ఈ నెల 6 వ తేదీన గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షతన అఖిలపక్ష రక్షణ సంఘం సమావేశం జరిగింది. అఖిలపక్ష రక్షణ సంఘం సభ్యులు స్వశ్రీ వేమూరిపల్లి శ్రీ కృష్ణ, నాదెళ్ల గోపాలకృష్ణయ్య, నన్నపనేని వెంకట్రావు (శాసనసభ్యులు) గారలు హాజరయ్యారు.

తాలూకాలోని పలువురు రైతులు, అధ్యక్షులు సమితి అధ్యక్షుడు శ్రీ జొన్నకూటి ఆదినారాయణ, ఈమని సమితి అధ్యక్షుడు శ్రీ లంకి రెడ్డి చినపాపిరెడ్డి, శ్రీ వెనిగళ్ల సర్వనారాయణరావు(ఎం.ఎల్.సి.)ప్రభృతులు హాజరయ్యారు.

ఈ సమావేశాన్ని తెనాలి సమితి బి. డి. ఒ. శ్రీ పాలడుగు వెంకట సుబ్బారావు ఏర్పాటు చేశారు. శ్రీ మేడూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో అధికాహారోత్పత్తి సాధించవలసిన ఆవశ్యకతను, తమ బృందం పర్యటన ఉద్దేశాలను వివరించారు.

ఎరువుల పంపిణీలో జరుగుతున్న అవకతవకలు గురించి స్వశ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు, పెనుమాలూరు పోలీసు సూపరింటెండెంటు శ్రీ డబ్ల్యు. ఎ. చాటోలియర్, శ్రీ ఎం. తరిణయ్యశర్మగారలు పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ ప్రసంగించారు. ఒకరోజు వేతనం రక్షణ నిధికి విరాళ మివ్వడానికి సభలో నిర్ణయించారు. ప్రభుత్వానికి అన్ని విధాల సహకరించడానికి తమ పథం చేశారు.

తాడేపల్లిగూడెం

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ స్టాక్ కౌన్సిల్‌కు రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు ప్రారంభోత్సవం చేశారు. కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరామ్ లాలిపలుకుల అనంతరం శ్రీ ఎం. టి. రాజు ప్రసంగిస్తూ దేశ విద్రోహ శక్తులను అణచివేయుటలో తోడ్పడ వలసిందని కోరారు. శాసన సభ్యుడు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు కూడా ప్రసంగించారు. స్టాక్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ వై. పార్థసారథి వందన సమర్పణ చేశారు.

తాడేపల్లిగూడెం తాలూకా ముస్లిం జమాయితు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెలగల దానిరెడ్డి అధ్యక్షతన సమావేశమై పాక్ దురాక్రమణను నిరసిస్తూ తీర్మానించారు.

క్రీడారంగం

డేవిస్‌కప్ ఇంటర్ జోన్ ఫైనల్ పోటీలు

బార్ సెలోనాలో నిర్వహణకు భారత్ అంగీకారం

కలకత్తా, అక్టోబర్ 14 : భారత్—స్పెయిన్‌ల మధ్య డేవిస్ కప్ ఇంటర్ జోన్ ఫైనల్ పోటీలు బార్‌సెలోనాలో జరగాలని ఆస్ట్రేలియా యిచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండడానికి భారత్ నిర్ణయించినట్లు అఖిల భారత లాన్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ సుమంత్ మిశ్రా నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ పోటీలు బహుశా నవంబర్ 12, 13, 14 తేదీలలో జరుగుతాయని అయన ప్రకటించారు.

ఈ పోటీలు కలకత్తాలో జరగాలని భారత్ కోరింది. భారత్‌లో పరిస్థితులు సామాన్యంగా లేనందున ఈ పోటీలు బార్‌సెలోనాలో నిర్వహించాలని స్పెయిన్ సూచించింది.

ఈ వివాదాన్ని ఆస్ట్రేలియా లాన్ టెన్నిస్ అసోసియేషన్‌కు నివేదించారు. వారు స్పెయిన్ సూచనకు అనుకూలంగా నిర్ణయం తెలియ జేశారు.

మన జట్టును ఎన్నిక చేసుకుని, ప్రయాణ కార్యక్రమాలు స్థిరపరించేందుకు వ్యవధి కలుగుటకు, పోటీలు నవంబర్ 12, 13, 14 తేదీలలో జరగాలని తాను ఆస్ట్రేలియాకు విజ్ఞప్తి చేశానని, అందుకు లోగా స్పెయిన్ కూడా అంగీకరించిందని శ్రీ మిశ్రా వివరించారు.

పరంగల్‌లో గ్రంథావిష్కరణ

వరంగల్, అక్టోబర్ 13 : రక్షణ కృషిని పెంపొందించేందుకై ఇద్దరు ప్రముఖ కవులు రచించిన "సమర భారతి" అనే తెలుగు పుస్తకాన్ని, "ఎల్ కర్" అనే ఉర్దూ పుస్తకాన్ని నిన్న ఇక్కడ రాష్ట్ర ప్రజారక్షణ మండలి సభ్యుడు శ్రీ అబిద్ ఆలీఖాన్ ఆవిష్కరించారు.

దేశరక్షణ కృషిలో కవులు, రచయితలు ప్రముఖ పాత్ర వహించ వలసి ఉందని, ఈ అత్యవసర పరిస్థితిలో వారు ప్రజలలో దేశభక్తిని ఉత్తేజపరిచి, రక్షణ కృషిలో పాల్గొనేటట్లు, చేయాలని ఈ సందర్భంలో జరిగిన సభలో మాట్లాడుతూ శ్రీ అబిద్ ఆలీఖాన్ పేర్కొన్నారు. జవాన్ల సంక్షేమ నిధికి ఇంతవరకు 4 లక్షల రూపాయలు వసూలు అయినట్లు ఆయన చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎ. హాలీమ్ మాట్లాడుతూ రైఫిల్ శిక్షణ అవకాశాన్ని వినియోగించుకోవలసిందని, మాతృభూమి రక్షణకు సైన్యంలో చేరవలసిందని ఉద్బోధించారు.

ఆవిష్కరించిన పుస్తకాలను వేలం వేయగా ఒక్కొక్క దానికి 51 రూపాయలు వచ్చింది. ఆ మొత్తాన్ని జాతీయ రక్షణ నిధికి సమర్పించారు.

దేశరక్షణ నిధికి

గుంటూరులో విరాళాలు

గుంటూరు, అక్టోబర్ 13 : గుంటూరు మిరపవ్యాపార పర్తకులు దేశరక్షణకు మొదటి దఫా విరాళంగా రు. 1116 లు సమర్పించారు.

ఎన్.జి.జి.ఓ. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరికి దేశరక్షణనిధికి ఒకరోజు జీతం సమర్పించాలని నిర్ణయించారు. జవాన్లకు విరివిగా రక్తదానం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర వార్తలు

బందరులో విద్యుచ్ఛక్తి ప్రసారంలో లోపాలు

పౌరుల ఇబ్బందులు

(స్వకీయ విలేకరి)

బందరు,అక్టోబరు 13—బందరు పట్టణములో వాడకందారులవల్ల నెలకు లక్ష రూపాయలు రెవిన్యూ వస్తున్నా విద్యుచ్ఛక్తి శాఖ నిర్లక్ష్యంవలన మంచి వ్యాపార సమయాల్లో గంటల తరబడి విద్యుచ్ఛక్తి సరఫరా నిలిచిపోవటం ఎక్కువగా జరిగి పౌరులకు ఇబ్బంది కల్గించటం హామూలైపోయింది.

ప్రతిరోజు ఎన్నిసార్లో ఒకప్పుడు సరఫరా హఠాత్తుగా ఆగిపోవటంతో జాతీయం కాబడ్డ ప్రభుత్వ సంస్థలంటేనే పౌరులు ఏవగించుకుంటున్నారు.

ప్రస్తుతం బందరులో ఉన్న విద్యుచ్ఛక్తి లైనులు 1939 లో వేసినవి, అప్పటినుండి ఈ లైనులన్నీ రస్టుపట్టి, ఏల్లాంటి క్లీనింగు చేయకపోవటం, ఈ శాఖకు ఇక్కడ ఒక అసిస్టెంటు ఇంజనీరు, ఇరువురు సూపర్వైజర్లు, 4 లైను ఇన్‌స్పెక్టరు, లైనుమెన్ వగైరా మరో 25 మంది, సరఫరా నిర

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 14: కె. ఆయి ప్రకాశ్‌రాం అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	70–85
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	56–62
4. పసుపు	100–125
5. కందులు	90–95
6. ఎర్రకందులు చిన్నవి	76–85
7. పెసలు	78–86
8. మినుములు	66–74
9. అంకలు	
10. శనగలు	140–150
11. ఉలవలు	62–63
12. బెల్లము	32–50
13. మిర్చి	195–275
14. చింతపండు	135–210
15. ఉల్లిగడ్డ	14–20.80
16. గోధుమలు	110–122
17. ఎర్ర గోధుమలు	
18. మక్క గోధుమలు	108–118
19. కుసుమలు	86–89
20. నువ్వులు	125–185
21. ఇలాతి పలుకు చిన్నది.	132–133
22. ఇలాతిపలుకు పెద్దది	158–160
23. ఆముదాలు	90 93
24. వత్తి గింజలు	60–62
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	125 128
27. చిన్న కంది పప్పు	110–114
28. మినపప్పు	90–94
29. పెసరపప్పు	110 114
30. శనగపప్పు	
31. పిరికినగపప్పు	119–125
32. అంకపప్పు	
33. ధనియాలు	185–190
34 ఇలాతికాయ	85–100

వెండి మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 14: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్ హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలో గాము రు.	295 00
2. వెండి 10 గాముల రు.	3.00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 14:

వెండి కిలో గ్రాం	రు. 301–00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3–05

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద బిల్లరగా 100 కిలో గ్రాముల రేటు రు. 301–00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు

సుపీరియర్ -	
కొత్త పంటవి రు.	117–00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరువతూరు	220–00

కొబ్బరినూనె

కోచిన్ ఎం. ఎస్.	రు 82 00
ఆలెప్పీ	రు 81–50
రాజా	రు 81–50

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 35–50

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఈ నెల 11 వ తేదీన ఢిల్లీ కంటోన్మెంట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రుడైన ఒక సైనికుని పరామర్శించారు.

చికిత్స పొందుతున్న సైనికులను కామరాజ్ పరామర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 14: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు మొన్న యిక్కడి సైనిక ఆస్పత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న సైనికులను పరామర్శించారు.

తీవ్రంగా గాయపడిన కొందరు సైనికులను ఆయన చూచి వారు దేశంకోసం తమ ప్రాణాలను త్యాగం చేయటానికి సిద్ధపడ్డారని వారి త్యాగం వలననే మనం శాంతియుత వాతావరణంలో జీవిస్తున్నామనీ ప్రతివారు తమ విధి నిర్వహణలో అప్రమత్తులై ఉండాలనీ అన్నారు.

తీవ్ర గాయాలతో కాళ్లకు కట్లుతో ఉన్న శ్రీ ఇక్బాల్‌సింగ్ అనే సైనికుడు కాంగ్రెసు అధ్యక్షుని చూచి తాను చేసిన దానిలో భృప్తి పడటం లేదనీ తనకు మరొక అవకాశం యిస్తే శత్రువును నాశనంచేయ గలనని అన్నప్పుడు శ్రీ కామరాజ చలించి పోయారు.

చికిత్స పొందుతున్న సైనికులకు యితోధిక సదుపాయాలు చేయటం కోసరం ఆస్పత్రి అధికారులకు శ్రీ కామరాజు 3000 రూపాయలు విరాళం యిచ్చారు.

—o:o—

రక్షణ నిధికి బిర్లాచే ఆరున్నర లక్షల రూపాయల విరాళం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త శ్రీ జి.డి. బిర్లా జాతీయ రక్షణనిధికి 6 లక్షల 51 వేల రూపాయల విరాళాన్ని ప్రధాని శ్రీ శాస్త్రికి పంపించారు.

వచ్చే నెలలోకూడ మరో 40 వేల ఆయన సమర్పిస్తారు.

'రొడీషియా విముక్తికై భారత్ తుదిదాకా మద్దతు'

సమితిలో పంత్ ప్రకటన

సమితి, అక్టోబర్ 13 :

దక్షిణ రొడీషియా అధికనల వివాదనొద్యమానికి విజయం లభ్యమయ్యే వరకు, ఎట్టి సంకోచమూ లేకుండా భారత్ మద్దతు యివ్వగలదని సమితి సర్వప్రతినిధి సభలో భారత్ ప్రకటించింది.

అంతకుపూర్వం ధర్మకర్తృత్వ సంఘం ఆమోదించిన రొడీషియాకు సంబంధించిన తీర్మానాన్ని బలపర్చటం ప్రసంగించిన భారత్ ప్రతినిధి శ్రీ పంత్ సైనికయం స్పష్టం చేశారు.

సమితి సర్వప్రతినిధి సభకూడా అత్యధిక మెజారిటీతో ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఫ్రాన్స్ వోటు చేయలేదు. బ్రిటన్ వోటింగులో పాల్గొనలేదు. 107–2 వోట్ల మెజారిటీతో రొడీషియా సమస్యపై తీర్మానాన్ని సమితి ఆమోదించింది.

ఈ తీర్మానం బ్రిటన్ నుద్దేశించి చేయబడ్డది. రొడీషియాలో. ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటనను నిరోధించాలని, అలా జరిగితే తిరుగుబాటును అణచివేసే చర్యలను తీసుకుని, అత్యధికుల ఆమోదానుగుణ ప్రభుత్వము ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ చేయబడ్డది.

శ్రీ పంత్ ఈ తీర్మాన్ని రొడీషియాలోని మజపాంకార, వర్ణవివక్షణయుత శక్తులు, వారి అభిమానులు వినికిమాలిన కాగితం ముక్కగా భావించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు.

ప్రపంచాన్ని 'చిచ్చు'లో పెట్టే యత్నానికి తతిమ్మా ఆఫ్రికన్ రాజ్యాలతో వార్తా రాకపోకల సంబంధాలను సైతం విచ్ఛిన్నం చేసేటందుకు రొడీషియా వెనుదీయదు అన్నారాయన.

తీర్మానంలో పేర్కొన్న మేరకన్నా చాలా దూరం ముందుకుపోయి, తతిమ్మా సభ్య ప్రపంచం నిర్ణయాలను చర్యలను తీసుకోవలసి ఉంటుందని అంటూ పంత్ "భారత దేశం ప్రబల శక్తులను, జాతి విచక్షణా శక్తులను, ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తుంది" అని ప్రకటించారు.

"ఇవాళ మేము తతిమ్మా సభ్య ప్రపంచంతో గొంతు కలుపుతున్నాము. శాంతియుతంగా పరిష్కారం జరగాలనే వాదానికి అవసరమయ్యే చర్యలతో రేపు మమ్ములను పిలిస్తే మేము సిద్ధమే. ఒకవేళ అలాకాక పోయినా, అంతిమ విజయం ఆఫ్రికన్‌లకు దక్కేదాకా ఈ విషయంలో మేము మా మద్దతును ఇస్తుంటాము."

తంతి ద్వారా తమ మద్దతును తెలిపారు.

కెనడా ప్రధాని పియర్సన్ మాత్రం వెంటనే ఎలాంటి వ్యాఖ్యను చేయలేదు కాని, విల్సన్ కార్యక్రమంలో ఆయనకూడా పాల్గొన గలరని పరిశీలకులు అంటున్నారు.

మలేసియా ప్రధాని ప్రకటన

లండన్, అక్టోబర్ 13—రొడీషియా సంక్షోభాన్ని నివారించే బాధ్యత బ్రిటన్‌ది మాత్రమేనని మలేసియా ప్రధాన మంత్రి తుంకూ అబ్దుల్ రెహమాన్ నేడు పేర్కొన్నారు.

రొడీషియా సమస్యను పరిష్కరించడానికి కామన్వెల్త్ ప్రధానులు ప్రయత్నించాలన్న బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ చేసిన సూచనపై శ్రీ రెహమాన్ కౌలాలంపూర్‌లో వ్యాఖ్యానిస్తూ రొడీషియా ఇంకా బ్రిటిష్ వలసగానే వున్నదని, అక్కడ తిరుగుబాటు జరిగినట్లయితే దానిని నివారించే బాధ్యత బ్రిటన్‌దేనని స్పష్టం చేశారు.

బ్రిటన్‌కు ఆస్ట్రేలియా, కెనడా న్యూజిలెండ్‌ల మద్దతు

బ్రిటిష్ ప్రధాని ప్రతిపాదనకు ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలెండ్‌లు వెంటనే తమ మద్దతును తెలిపాయి.

న్యూజిలెండ్ ప్రధాని సర్ కెయిత్ హోలియోక్ నేటి [illegible] న్యూజిలెండ్ పూర్తిగా [illegible] ఆస్ట్రేలియా [illegible]

పి. ఎల్. 480 ఒప్పందం పొడిగింపు వ్యవహారం

అమెరికాకు భారత్ అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబర్ 13 : ఆహారధాన్యాల సరఫరాకు సంబంధించిన పి.ఎల్. 480 ఒప్పందాన్ని తిరిగి పొడిగించే విషయంలో విస్పష్టమైన సమాధానం ఇవ్వవలసిందని భారత్ అమెరికాను కోరినట్లు తెలుస్తున్నది.

కొంతకాలంగా పి.ఎల్. 480 ఒప్పందం క్రింద ధాన్యం సరఫరాలు నెలవారీగా అందుతూ ఉన్నాయి. 140 లక్షం టన్నుల ధాన్యం సరఫరాకు సంబంధించిన రెండేళ్ల ఒడంబడికను అధ్యక్షుడు జాన్సన్ ఆమోదించవలసి ఉన్నదని తెలుస్తున్నది.

ఈ విషయమై ఏదో ఒక విస్పష్టమైన సమాధానంకొరకు భారత్ ఎదురుచూస్తోంది. దీర్ఘకాలికమైన సహాయపు ఒడంబడికకు అవకాశం లేకుంటే ఇతర ఏర్పాట్లు చేసుకోవాలని భారత్ వాంఛిస్తోంది.

ఇదిలా ఉండగా ఒకవేళ పి.ఎల్. 480 క్రింద ఆహార సరఫరాలు అందకపోతే అనుసరించాల్సిన అత్యవసర కార్యక్రమాన్ని ఆహార వ్యవసాయశాఖ రూపొందించింది.

లక్ష జనాభాకు పైబడిన పట్టణాలన్నిటిలోనూ రేషనింగు ప్రవేశపెట్టమని అన్ని రాష్ట్రాలనూ ఆదేశించినందున, ఖచ్చితంగా ధాన్యం సరఫరా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంలో కేంద్రం సత్వర చర్యలు తీసుకోదలుస్తున్నది.

ఆహారశాఖ నెదుర్కొంటున్న ప్రధాన సమస్య బియ్యం. వానలు పడకపోయినా, వరి పరిస్థితి మామూలుగానే ఉంది. క్రిందటి పంటలో ధాన్యం ధర బాగా గిట్టుబాటుగా ఉన్నందున రైతులు ఈ ఏడు కొత్తగా వరినాటారు. ఈ విధంగా సర్వాభావంవల్ల వరి ధాన్యం ఉత్పత్తికి తగిలిన దెబ్బను తట్టుకోవటం జరిగింది.

బియ్యం దిగుమతికి సంబంధించి అనేక ప్రతిపాదనలు ఉన్నాయి. తాయ్‌లెండ్‌నుండి బియ్యం తెప్పించుకోవచ్చు. అయితే విదేశ ద్రవ్యం ఒక ప్రధాన సమస్య. సబ్సిడీలు ఇచ్చి తాయ్‌లెండ్‌కు ఎగుమతులను పెంచవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

పి.ఎల్. 480 క్రింద దీర్ఘకాలిక ఆహార సరఫరాల విషయంపై వ్యాఖ్యానిస్తూ ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా భారతదేశానికి కావలసిన ధాన్యం అందుతుందని తాము ఆశిస్తున్నామన్నారు.

పి.ఎల్. 480 సరఫరాలను గురించి పూహాగానాలు చేయుటం తమకిష్టం లేదనీ స్వయంసమృద్ధి సాధించి ముక్కాళ్లపై నిలవాలనేదే ప్రధాన విషయమనీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు అన్నారు.

వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా 1966–67కు సంబంధించిన 410 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళికను ఆహార వ్యవసాయశాఖ తిరిగి రూపొందించింది.

లారీ, రిక్షా ఢీ

రాజమండ్రి, అక్టోబర్14 :నిన్న సోమవారం ఇక్కడ గోదావరి గట్టున ఒక లారీ, రిక్షాను ఢీకొనగా, రిక్షాలో వున్న ఇద్దరు స్త్రీలు దుర్మరణం పాలయ్యారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

తాకట్టు నగల వేలము

డి. సి. షా పవర్ లాఫ్ అటార్నీవారి ఉత్తర్వుల ననుసరించి శ్రీ పి.ఎం.షావారి తాకట్టు అస్తిని మరియు ఇతర ఆస్తులను శ్రీ ఎల్.బి. జెయిన్ ఆక్షనర్స్ & అటార్నీవారిచే పై పార్టీ యొక్క మరియు ఇతరుల బాధ్యతమీద రామమోహన్ లైబ్రరీహాల్, బందర్‌రోడ్, విజయవాడ–2లో శ్రీ ఎ. రఘుపతిరావు, బి. రావు (ఆనర్స్), బి.ఎల్. అడ్వొకేట్ విజయవాడ—2 వారి సమక్షములో 17–10–65 తేది ఉదయం 10 గంటలకు వేలువేయ వేయబడును.

పూర్తి సెట్లలో స్వచ్ఛమైన వజ్రములు, ముత్యములు, కెంపులు, పచ్చలు, నెక్లేసులు, చెవిరింగులు, ఉంగరములు, గాజులు, ఇతర అనేక రకముల (అన్ని అభరణములు బంగారు నియంత్రణ నిబంధనల క్రిందికి రావు) నగలను శనివారము 16–10–65 మధ్యాహ్నం 2 నుండి 6 గం.ల వరకు పరిశీలించుకొనవచ్చును.

ఎల్.బి.జెయిన్, ఆక్షనర్.

కావలయును

బిషప్ ఆజరయ్య బాలికోన్నత పాఠశాల విజయవాడ—2

పూర్తి అర్హతకలిగిన ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్‌లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము ప్రభుత్వస్కేలు(ప్రకారం. దరఖాస్తు కాపీని జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసరు కృష్ణా, మచిలీపట్టణం వారికిపంపవలెను.

హెడ్‌మిస్ట్రెస్ & కరస్పాండెంట్

అదృష్ట జీవితమున్నదా ?

తెలుసుకోవేవారు పోస్టుకార్డుపై ఒకపండు పేరు, మీవారు వయస్సు, పూర్తి పేరు, అడ్రసుతో వ్రాసి పంపండి. కేరళ జ్యోతిషశాస్త్ర ప్రకారం వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయములు, వివాహం, సంతానం, స్త్రీ సుఖములు, లాటరీ, అదృష్ట ఘడియలు, దూరయాత్రలు వగైరా వివరములు 12 నెలలకు కల్పిస్తాము. వ్రాసి రు. 2–75కు వి.పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతిచెందిన—

ఎం. షరీఫ్ జ్యోతిషి

పొత్తూరుపేట, గుంటూరు (ఎ.పి.)

మ్యాకోరక్ (కోరక్) అహమదాబాద్ □ మ్యాకోరక్, వడియాడ్ □ స్టాండర్డ్, బొంబాయి □ స్టాండర్డ్ (మ్యాచైన్). బొంబాయి □ స్టాండర్డ్, దేవన్ □ సాన్సూన్. బొంబాయి □ సాన్సూన్ (మ్యాయూనియన్), బొంబాయి □ మూరత్ కాటన్, మూరత్ □ మఫత్‌లాల్ సైన్, సవసారి.

LPS-Alyers. 5.65 T

"హాజీపీర్ నుంచి భారత్ సేనను ఉపసంహరించుకోదు" సాదిక్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 14 :

హాజీపీర్ కనుమ నుంచి కాని, ఇతరత్రా పాక్ ఆక్రమిత ప్రాంతాలలో ఎస్తుతం మన సేనలు కైవసం చేసుకుని ఉన్న ప్రాంతాల నుంచి గాని భారతసేనలు ఉపసంహరించుకోడం అనేప్రశ్నే లేదని ఎన్నటికీ ఆక్రమిత ప్రాంతాలను భారత్ ఖాళీ చేయదని కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ ప్రకటించారు.

జమ్మూ మనీదు ప్రాంతాన్ని జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ సైన్యం పేర్కొన్న ప్రాంతాలే రేఖగా పాకిస్తాన్ గత 18 సంవత్సరాలుగా కాశ్మీర్‌లోకి దుందగేంద్రను నడిపి శాంతి భద్రతలను పాడు చేస్తున్నదని శ్రీ సాదిక్ వివరించారు.

"ఆజాద్ కాశ్మీర్ అందులో పాక్ పేర్కొనే భూభాగమంతా కాశ్మీర్ రాష్ట్రంలోనిది. పాకిస్తాన్‌కు అక్కడ ఉండే హక్కు లేనేలేదని" కాశ్మీర్ ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

ఆయన ఇలా అన్నారు :

"మనది యీ ప్రాంతం నుంచి పాకిస్తాన్‌ను ఖాళీ చేయించే విషయం ఆసక్తిగలదైంది. ఇప్పటి యుద్ధము పూనుకొనకపోతే యీ కార్యక్రమాన్ని అగు చర్యం ద్వారా భారత ప్రభుత్వమే తీసుకో వల్సి ఉంటుంది"

"జాంబ్ ముద్దగ ప్రాంతాల నుంచి పాకిస్తాన్ తన సేనలను వెనక్కి తీసుకుంటే తప్ప భారత్ సేనలకు, లాహోర్ పరిసరాలకు, లాహోర్ రంగంలో నుంచి ఖాళీ చేసి వెనక్కి రాదని సాదిక్ పేర్కొన్నారు.

"ఇటీవల పాకిస్తాన్ చేసిన దురాక్రమణకు పాలయిన్న పరిణామ రేఖను పాకిస్తాన్ తెలుసుకుని చేయాలి. ఇక భారతదేశం ఎలా కాలమయ్య నిర్ణయ సంబంధ్ధ రేఖ అనేది యుద్ధ పరిణామరేఖగాదు. శాశ్వతంగా దీర్ఘకాలంలోనిదిగా పరిణామ్ధ రేఖ. అది పాక్ జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రం నుంచి వెనుకకు పోవడం ద్వారా ఏర్పడుతుంది." అని ఆయన ప్రకటించారు.

"పాకిస్తాన్ ప్రజలతో మనకు వైరం లేదు. పోతే వారట్టి దుర్మార్గ పరిపాలకులు' అన్నారన్నారే అన్నదానికి సానుభూతి ఉన్నది'రి పాక్ ప్రజలు నేడు వారి నాయకుల అసత్యాలగ ప్రచారంలో మభ్య పడుతున్నారు. అది అలా ఉండగా సుదం పాక్ దురాక్రమణ పెట్టిన విషమ పరీక్షలో విజయవంతంగా మన ఘటి నిరూపించుకున్నాము."

పాకిస్తాన్ 6 కోట్ల భారత ముస్లింలకు నాయకురాలనే భ్రమనించి బయట పడింది. సిక్కుల విషయంలోను వారు గుణపాఠం నేర్చుకున్నారు."

ఆయన ఇంకా ఇలా అన్నారు :

"శాస్త్రి ప్రభుత్వం నిర్ణయం తీసుకునేరోగా పాకిస్తాన్ సేనలు ఢిల్లీ శివార్ల కొస్తాయనుకున్నది పాక్ భ్రమ. కాని, అలా జరుగకుండే యోచన పూర్తి కాకుండానే భారత్ జవాన్‌లు లాహోర్ పాలిమేరల్లో వీర విహారం చేస్తూ కనబడ్డారు"

"మతమే జాతీయతకు ప్రాతి పదిక అయితే, ఇరాన్, ఇరాన్ అడ్డుగిస్తాన్, పాకిస్తాన్ అన్ని ఒకే దేశంగా ఉండక పడిపోగా ఉన్నాయేం ?" అని శ్రీ సాదిక్ ప్రశ్నించారు.

పాకిస్తాన్ యుద్ధపరి పోరాటంలో 'దెబ్బ'న దెబ్బతిన్నదని పేర్కొన్న శ్రీ సాదిక్ పాశ్చాత్య రాజ్యాల పక్షపాత బుద్ధిని నిలదీసారు.

"కాశ్మీర్ 'నిజం' చేదుగావున్న అంగీకరించడం మేలు"

పాకిస్తాన్‌కు నేపాల్ పత్రికలు హితవు

ఖట్మాండూ, అక్టోబర్ 14: "నిజాలు మన యిష్టానిష్టాల ననుసరించి వుండవు. సాధ్యమైనంత తొందరగా వాటిని గుర్తించి నిజానికి మనమే సరి పెట్టుకుపోవాలని గుర్తించడం మంచిది" అని పాకిస్తాన్‌కు నేడు ఖట్మండూ నుంచి ప్రకటితమయ్యే స్వతంత్రపత్రిక "కామన్ (ఆంగ్లం) ఒక సంపాదకీయంలో హితవు చెప్పింది.

భారత—పాకిస్తాన్‌ల సంఘర్షణపై సంపాదకీయం వ్రాస్తూ ఆ పత్రిక "కాశ్మీర్ విషయంలో అక్కడ శాంతిభద్రత దృష్ట్యా ఇప్పుడున్న దాని [illegible] పేర్కొన్నదిట "అశాంతిది [illegible] కాదు" అని కూడా ఆ పత్రిక [illegible]

"ఇందుకు తార్కాణం [illegible] పాకిస్తాన్ దాడిచేసి పాండవ ఘటనే".

కాశ్మీరుపై సాయుధ పరిష్కారానికి పూనుకున్న పాకిస్తాన్‌కు నేడు పిగిలినదల్లా సైనికంగా భారత్‌పై విజయం సాధించడంకాని, అది పూర్తిగా అసాధ్యమన్నది తేలిపోయింది. ఈ దాడి తర్వాత భారత్ అన్నివిధాల సైనికంగాకూడా అజేయమని ఋజువు అయిపోయింది. అని కామన్ పత్రిక వ్రాసింది.

పోతే దవుత్య స్థాయిలో పాక్ వైఫల్యాన్ని కూడా ఈ పత్రిక పేర్కొన్నది. "చివరికి చైనా చెలిమికి అర్రులుజాచిన' పాకిస్తాన్‌కు నేడు తన తరపున ఆ చైనాకూడా యుద్ధం చేస్తుందనే అవకాశాలు కానరావడంలేదు. ఇవాళ రావల్పిండి, యుద్ధం చేయాలా? మానాలా? అనే, సంకటావస్థలోనున్నది"

ఇవన్నీ చేదు నిజాలే అయినా వీటిని గ్రహించడంమేలని ఆ పత్రిక సలహా ఇచ్చింది.

కాశ్మీరుపై పాశ్చాత్య వైఖరిని పాక్ పట్ల దాని పక్షపాత ధోరణిని నేపాల్ దినపత్రిక స్వతంత్ర సమాచార ఖండించింది.

"అయూబ్‌ఖాన్ ఈ విషయంలో బ్రిటన్ చైనా అమెరికాలకు ఏకీభావాన్ని తయారు చేయగలిగాడు. నిజంగా అతన్ని ఆ మూడు రాజ్యాలు అభినందించాలి" అంటూ వ్యంగ్యంగా ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

"అతి శత్రుత్వం మైత్రికూడా దారితీస్తుందన్న వింతను అమెరికా, బ్రిటన్‌లు చైనాలో నిరీక్షించి చూపించాయి" అని "స్వతంత్ర సమాచార్" అన్నది. మరో పత్రిక నేపాలీ దినపత్రిక" [illegible] భారత్—చీనా మధ్య యుద్ధ [illegible] సంభవము [illegible]

ఢిల్లీలో విషాహార బాధితులు

120 మందిలోను 10 మంది పరిస్థితి ఆందోళనకరం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13 : విషాహారం తినిన కేసుల క్రింద, గడచిన 24 గంటలలో, స్త్రీ, శిశువులు సహితంగా 120 మంది ఇచట ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

ఈ సందర్భంలో పోలీసులు ఒక హల్వాదుకాణదారుపై కేసు రిజిస్టరు చేశారు. దుకాణము నుండి శాంపిల్ మిఠాయిలు కొన్ని లేబరేటరీ పరీక్షకు పంపారు.

ఆహార పరీక్షా నివేదిక కోసం పోలీసులు యెదురు చూస్తున్నారు.

ఆస్పత్రి దగ్గర విచారించగా, 60 మందిని నయం చేసి పంపివేసినట్లు, మిగతా 60 మంది యింకా హాస్పిటల్‌లోనే ఉన్నట్లు వారిలో పది మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

—o:o—

అణ్వాయుధాల తయారీ వార్తలు

లండన్‌లో పాటిల్ ఖండన

లండన్, అక్టోబర్ 12 : భారత రైల్వే మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ప్రధాని శ్రీ శాస్త్రి ప్రతినిధిగా అమెరికాలోను, లాటిన్ అమెరికా రాజ్యాలలో పర్యటించేందుకు వెళుతూ ఇక్కడకు వచ్చిన సందర్భంలో, భారతదేశం, అణ్వాయుధాలు చేయటానికి నిర్ణయించిందని బ్రిటిషు పత్రికలలో వచ్చిన వార్తలు ఖండించారు.

భారతీయ జర్నలిస్టులతో తన హోటల్ బసలో మాట్లాడుతూ శ్రీ పాటిల్, అణ్వాయుధాలు తయారు చేసే ఉద్దేశం కూడ భారత్‌కు లేదని అన్నారు.

జాన్సన్ ఆరోగ్యం

బెతెస్డా, మేరీలాండ్, అక్టోబర్ 13 : వైద్యుల సలహాపైన, బెతెస్డా ఆసుపత్రిలో తమ కార్యక్రమాలను తగ్గించుకొనడానికి, అమెరికా అధ్యక్షులు జాన్సన్ నిర్ణయించుకున్నారు.

ఆయన ఎవరినీ కలుసుకొనరని ఆయన పత్రికా ప్రతినిధి శ్రీ బిల్ మోయర్స్ ప్రకటించారు.

శ్రీ జాన్సన్ పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని శ్రీ మోయర్స్ ప్రకటించారు.

వచ్చే క్రిస్మస్ నాటికి రొడీషియా స్వాతంత్ర్యం

ప్రధాని ఇయాన్ స్మిత్ ప్రకటన

శాలిస్‌బరి, అక్టోబర్ 12 : శ్వేతజాతి పాలనలోగల బ్రిటిష్ వలసదేశమైన రొడీషియాకు క్రిస్మస్ నాటికి స్వాతంత్ర్యం లభించగలదని తాను ఖచ్చితంగా చెప్పగలనని రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్ లండన్‌లో చర్చలు జరిపి, నేడిక్కడకు తిరిగి వచ్చిన అనంతరం ప్రకటించారు.

ఈ క్లిష్టసమస్యపై రొడీషియా ప్రభుత్వం ఆశ్చర్యకరమైన చర్యలు తీసుకొనే అవకాశాలు లేవని అంతకుముందు అధికారవర్గాలు ఖండించారు.



గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం.ఆశ్వయుజ బ॥ పంచమి 1965 సం. అక్టోబరు 15 శుక్రవారము శుక్ర॥ పంచమి : సా. 4—32; రోహిణి : ఉ. 8—20: వర్జ్యం: ప. 1—42 మొదలు 3—14 వరకు.

1965 సం. అక్టోబరు 16 శనివారం శని॥ షష్ఠి : ప. 2—41 మృగశిర ; ఉ. 7—20: వర్జ్యం: ప. 3—16 మొ. 4—46 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన వనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం.ఆశ్వయుజ బ॥ పంచమి శుక్రవారం

పాక్ అతిక్రమణలు

—:o:—

భద్రతామండలి ఆ దేశం ప్రకారం సెప్టెంబర్ 23 నుంచి భారత పాకిస్తాన్ల మధ్య యుద్ధ విరమణ ఒప్పందం అమలులోకి వచ్చినది లగాయితూ పాకిస్తాన్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది; ఒక్కరోజైనా తెరిపి లేకుండా భారత ప్రాంతాలను అతిక్రమిస్తూనే ఉంది. ఈ అతిక్రమణలు ఏ ఒక్క ప్రాంతానికో గాక కాశ్మీర్‌లో తిత్వాల్ రంగంనుంచి రాజస్థాన్‌లో బార్మర్ వరకూ సాగుతూనే ఉన్నవి. భారత ప్రభుత్వం ఇచ్చిన లెక్క ప్రకారం కిడిచిన 20 రోజులలో 251 అతిక్రమణలు జరిగాయంటే అసలు యుద్ధ విరమణను పాకిస్తాన్ పాటించడంలేదనే స్పష్టమవుతుంది పైగా ఇవి జరుగుతున్న తీరు చూస్తే ఇవి మామూలు అతిక్రమణలు కావని కూడా స్పష్టపడుతోంది. ఈ నెల మొదటి వారంలో అఖ్నూర్ రంగంలో జరిగిన దాడి, మొన్న 11 నితిత్వాల్ రంగంలో జరిగిన దాడులే ఇందుకు ఉదాహరణ. అఖ్నూర్ రంగం దాడిలో 35 మంది, తిత్వాల్ రంగం దాడిలో 80 మంది శత్రు సైనికులు హతమవడం బట్టి ఇది ఏ పరిమాణంలో జరిగిన దాడులో, ఎన్ని వందల మంది శత్రు సైనికులు ఇందులో పాల్గొని ఉంటారో ఊహించవచ్చు

ఈ దాడులు సాగిందడంలో పాకిస్తాన్ ఉద్దేశ్యం యుద్ధ విరమణ శ్రేణి పొడవునా పరిస్థితిని కిల్లోలితంగా ఉంచాలని మాత్రమే గాదు; ఇటీవల యుద్ధంలో కోల్పోయిన ప్రాంతాన్ని వీలైనంతగా తిరిగి ఆక్రమించుకోవాలని భారతి సేనల చేజిక్కిన కీలక స్థానాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని పాకిస్తాన్ ప్రయత్నం. ప్రత్యేక యుద్ధంలో సాధించలేకపోయిన దానిని, యుద్ధ విరమణ అవకాశంగా తీసుకుని దొంగ దాడుల ద్వారా సాధించాలని పాకిస్తాన్ పూనుకున్నట్లుంది.

పాకిస్తాన్ యుద్ధ విరమణ అతిక్రమించి ఇలా అక్రమంగా పెద్దపెట్టున దాడులు సాగిస్తున్నదంటే, అందుకు సమితి అధికారుల వైఖరే ముఖ్య కారణం. గ్రీతం 20 రోజులుగా వివిధ రంగాలలో పాకిస్తాన్ సాగిస్తున్న యుద్ధ విరమణ ఒప్పందం ఉల్లంఘనలు గురించి భారతప్రభుత్వం, ఏ రోజు కా రోజు సమితి పరిశీలకులకు ఫిర్యాదు చేయడమే గాక సమితి ప్రధాన కార్యదర్శికి కూడా అనేక పర్యాయాలు తెలియచేరించింది అయినా భారత్ ఫిర్యాదులు, ఆక్షేపణలు అన్నీ చెవిటికి శంఖూదినట్లుగా తయారైనవే తప్ప ఫలితం శూన్యం. యుద్ధవిరమణ ఖచ్చితంగా అమలు జరిగేట్లు చూచే బాధ్యత తమది కాదని సమితి అధికార్లు అనుకున్నారో, లేక ఆ బాధ్యతను నిర్వహించలేని అశక్తులైనారో తెలియదు దీనికి తోడు యుద్ధవిరమణకు, సేనల ఉపసంహరణకు ముడిపెట్టి చూడటం, యుద్ధ విరమణ శ్రేణి అంటూ ఖచ్చితంగా లేదని, అవి తుణ తుణం మారేదిగా ఉంటున్నదని సమితి కార్యదర్శి వ్యాఖ్యానించటం విచిత్రంగా ఉంది యుద్ధవిరమణ అంటే మామూలు పరిభాషలో ఉభయ సైన్యాలు ఉన్నచోట ఉండి కాల్పులు విరమించడం, అని అర్థం. కాల్పుల విరమణ నాడు ఉభయ సైన్యాలు ఏయే స్థావరాలలో ఉంటాయో వాటిని ఆధారంగా తీసుకుని యుద్ధవిరమణ శ్రేణిని గుర్తించటం జరుగుతుంది ఈ స్థావరాలు తుణ తుణం మారేవిగా ఉంటే అసలు యుద్ధవిరమణే జరుగు లేదని అర్థం చేసుకోవాలి. అంటే భద్రతామండలి తీర్మానంలో ప్రధానాంశమైన మొదటి అంశం అమలు కాలేదని అనుకోవాలి సమితి అధికారుల భావం అదేనేమో బోధపడదు. ఏమైనా సమితి అధికార్లు ఇటువంటి వైఖరిని అవలంబించడం చేతనే, పాకిస్తానీకు ఊతం లభించినట్లయింది భద్రతామండలి ఆ దేశం పైతను అంగీకరించిన యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఎన్నిసార్లు అతిక్రమించినా, సమితి అధికార్లు గుర్తించి ఆ ప్రకారం నడుచుకోకపోతే, యుద్ధ విరమణ, సైన్యాల ఉపసంహారం, రాజకీయ సమస్య పరిష్కారం ఇవన్నీ కలగాపులగం చేసి పరిస్థితిని అయోమయం చేయడం మానుకోకపోతే, పాకిస్తాన్ అతిక్రమణలు ఇంతలో ఆగే అవకాశం లేదు పైగా చినికిచినికి గాలివాన అయినట్లు మళ్ళీ భారత్ పాకిస్తాన్ల మధ్య పెద్ద యుద్ధానికే దారితీయవచ్చు అదే జరిగితే సమితి అధికారుల అశక్తతే అందుకు కారణం అవుతుంది.

ఆఫ్రికాలో చైనా ఎత్తుగడ

జాంబన్ రైలుమార్గానికి సహాయం సాకుతో కుతంత్రం

ఆఫ్రికనులు దశాబ్దిగా కలలు కంటున్న తూర్పు ఆఫ్రికా రైలుమార్గ నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక సర్వేను చైనా నిపుణుల బృందం ప్రారంభించింది. జాంబియాలోని ఎండోలా నుండి టాంజానియాలోని దార్—ఎస్—సలామ్ వరకు 1320 మైళ్ళు. ఈ రైలుమార్గానికి పెట్టుబడి విషయం ఇంకా నిర్ణయించబడలేదు.

రాజకీయ ప్రాముఖ్యతలోను, పెట్టుబడి విషయంలోను ఈ రైలుమార్గము ఈ అలిఖిత సిద్ధి ప్రాజెక్టుతో పోల్చి చూస్తే నాజర్ అమలు జరిపిస్తున్న అస్వాన్ డాం అల్పమై పోతుంది.

తూర్పు ఆఫ్రికా రైలుమార్గ నిర్మాణానికి పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ దేశాలు తిరస్కరించినప్పుడు చైనా ప్రధాని శ్రీ చౌ—ఎన్—లై ఇది సాధ్యంగా తోచింది. ఈ రైలుమార్గానికి కయ్యే ఖర్చుల్లో కొంత పెట్టుబడి పెట్టేందుకు అమెరికా తన యిష్టాన్ని సూచించింది. బ్రిటన్, పశ్చిమ జర్మనీ, జపాన్ శ్రద్ధాశక్తులను కనబరచాయి. అదేవిధంగా చైనా ఈ రైలుమార్గాని కయ్యే మొత్తం ఖర్చు 750—1500 లక్షల డాలర్లు పెట్టుబడి పెడతా నన్నది.

ఆఫ్రికనులకు ఈ రైలుమార్గము ప్రాముఖ్యత దేశాల మధ్య శత్రుత్వం కంటె చాలా ముఖ్యమైనది. జాంబియాలోని ఖనిజ సంపదను నిరాటంకముగా హిందూమహాసముద్రంలోని రేవులకు పంపాలని ఆఫ్రికనుల తలంపు. ప్రస్తుతము రైలుమార్గమున్న తెల్లవాళ్ల ఆధ్వర్యములోని రొడీషియా, మొజాంబిక్ నుండి జాంబియా ఖనిజం రవాణాకు ఎలాటి అవరోధాలు లేకుండా చూచుకోవాలన్నదే వారి తలంపు.

సహారా ఎడారికి దిగువనున్న ఆఫ్రికాలో తన వనరులుబడిని వ్యాప్తి చేసుకునేందుకు ఈ రైలుమార్గము ప్రాజెక్టు మంచి అవకాశమని చైనా భావించింది. రొడీషియాలో అల్ప సంఖ్యాకులైన తెల్లవాళ్ల ప్రభుత్వాన్ని జాంబియా వ్యతిరేకించింది. గనుక రొడీషియాలో శ్రీ ఐయాన్‌స్మిత్ ప్రభుత్వము ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తే, అప్పుడు జాంబియాకు తన ఖనిజాన్ని రేవులకు చేరవేసేందుకు వేరే మార్గ ముండదు.

అస్వాన్ డాం నిర్మాణంలో ఈజిప్టుకు సహాయం చేయడానికి సుముఖత చూపినందుకు విచారించిన పాశ్చాత్య దేశాలు ఈసారి వివేకవంతముగా వ్యవహరించేందుకు నిశ్చయించుకున్నవి. చైనాను దూరంగా ఉంచేందుకై ఆఫ్రికనులకు సహాయము చేయడానికి సోవియెట్ కూటమిలోని చాలా దేశాలు, పాశ్చాత్య దేశాలతో "అభివృద్ధి కన్సార్టియం"లో చేరే విషయంలో ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

తూర్పు ఆఫ్రికా రైలుమార్గం ప్రాజెక్టు విషయంలో సమిష్టిగా వ్యవహరించేందుకు టాంజానియా, జాంబియా, ఉగాండా, కెన్యా నాయకులు నిర్ణయించుకున్నారు. ఈ నాలుగు దేశాల సమిష్టి విధానానికి ప్రాతిపదిక—బాధ్యతలను పంచుకోవడము తమకు క్షేమకరమైన మార్గ మనుకోవడమే. తూర్పు ఆఫ్రికాలో చైనా చాలా ఆసక్తి చూపుతున్న దృష్ట్యా ఈ దేశాల నాయకులలో అనుకున్నారు. అయితే "విప్లవానికి సమయ మొచ్చింది" శ్రీ చౌ—ఎన్—లై మాటలను వారు మరువలేదు. తమ అధికారమునుండి తొలగించడమే చౌ—ఎన్—లై పేర్కొన్న విప్లవం ఉద్దేశమని కూడా వారికి తెలుసు. అయితే తమ దేశాల అభివృద్ధి ఆశయాలనే వారు కాంక్షిస్తున్నారు. రైలుమార్గాన్ని సాధించవచ్చునని వారు విశ్వసిస్తున్నారు.

ఈ 4 దేశాల నాయకులలో అభిప్రాయ భేదాలు కూడా ఉన్నాయి. రైలుమార్గ నిర్మాణానికి సహాయంగా లభించే డబ్బు కమ్యూనిస్టు దేశాలదా లేక పాశ్చాత్య దేశాలదా అన్న విషయం తమ కవసరమని టాంజానియా అధ్యక్షుడు శ్రీ నైరెరి అన్నారు. చైనా సహాయాన్ని అంగీకరించేందుకు జాంబియా అధ్యక్షుడు శ్రీ కౌండా యున్నపడటంలేదు. స్వాతంత్ర్యము ప్రకటించేందుకు రొడీషియా ఏకపక్షంగా నిర్ణయించితే, విమానాల ద్వారా రవాణాకు ప్రత్యామ్నాయ రైలుమార్గానికి పోర్చుగీసు అంగోలాపై పత్తిడి తేవడానికి, ఆయుధము, ఇంధనాల నిల్వకు తమ దేశము పాశ్చాత్య దేశాలపై ఆధారపడవలసి వస్తుందని శ్రీ కౌండా అభిప్రాయం.

ప్రపంచములోని రాగిగనులలో 5 వ వంతు జాంబియాలోనే ఉన్నవి. ఒక్క రాగి ఎగుమతి వల్లనే 1964 లో 1140 లక్షలడాలర్లు విదేశీ ద్రవ్యమును జాంబియా ఆర్జించింది. ఈ సంపద నంతటిని తమ దేశాలలో పారిశ్రామికాభివృద్ధికి వినియోగించుకోవాలని ఆఫ్రికా జాతీయ నాయకుల అభీష్టము.

తూర్పు ఆఫ్రికా రైలుమార్గ నిర్మాణానికి విదేశీ సహాయంకోసం టాంజానియా, జాంబియా, ఉగాండా, కెన్యా దేశాలు చాలా కాలంగా కృషిచేస్తున్నాయి. అయితే వాటి కృషి అంతగా ఫలించలేదు. ఈ రైలుమార్గానికి సహాయం చేస్తానని చైనా చేసిన ప్రతిపాదన పాశ్చాత్యదేశాల దోరణిని మార్చింది. గత జూన్‌లో లండన్‌లో కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో, రొడీషియా సమస్యపై ఆఫ్రికన్ నాయకులు బ్రిటన్‌కు ఎదురు తిరిగినప్పుడు, తమ వైఖరి సరియైనదని ఆఫ్రికన్ నాయకులు భావించినప్పుడు, చైనా ప్రధాని రైలుమార్గ నిర్మాణానికి సహాయము చేస్తానని ప్రతిపాదించారు. దీనినిబట్టి చైనా ప్రతిపాదన వెనుకఉన్న రాజకీయ ఉద్దేశాలు తెలిసిపోతాయి. ఈ రైలుమార్గానికి పాశ్చాత్య దేశాలు పెట్టుబడి పెట్టేట్లు చేయడము మాత్రమే చైనా ప్రతిపాదన ఉద్దేశ్యము కాకపోవచ్చు. ఎందుకంటే పేదలు, అజ్ఞానులు, రోగపీడితులైన ప్రజల 'విముక్త పోరాటాల' పైనే చైనా నెట్టుకవస్తున్నది. అందుచేత పై నాలుగు ఆఫ్రికా రాజ్యాలలోను సంపన్నముగా చేసేందుకు ఆ దేశాలలో రాజకీయ సుస్థిరతను నెలకొల్పేందుకు పాశ్చాత్య దేశాలను ప్రోత్సహించడం వల్ల చైనాకు ఏమీ లాభదాయకం కాదు. "జాంటన్" రైల్వే నిర్మాణముతోబాటు

శ్రీ థామస్ లాండ్

అఫ్రికాలో తన పలుకుబడి వ్యాప్తి అయితే చైనా లక్ష్యము నెరవేరుతుంది. 4 ఆఫ్రికా దేశాల నాయకులు చైనా సహాయాన్ని తీసుకునేందుకు నిర్ణయించితేనే, చైనా ప్రతిపాదన అభివృద్ధి ప్రాజెక్టుగా రూపం దాల్చుతుంది. చైనా డబ్బు వెంటనే చైనా పరికరాలు, సాంకేతికులు, సిద్ధాంత సలహాదారులు సరఫరా కావడం జరుగుతుంది. ఆ వెనువెంటనే ప్రాజెక్టు పని ప్రారంభము కాగలదు. బహుశ: తూర్పు ఆఫ్రికా రైలుమార్గానికి డబ్బు పెట్టుబడి పెట్టేందుకు పాశ్చాత్య దేశాలు ఇష్టపడుతుండటానికి కారణము ఇదే కావచ్చు. పాశ్చాత్యుల ప్రతిపాదనలు ఇంకా అస్పష్టంగానే ఉన్నాయి. అయితే వాషింగ్టన్, లండన్, బాన్, అల్బానా, టోకియో తదితర పట్టణాలలో తూర్పు ఆఫ్రికా రైలుమార్గము నిర్మాణ విషయంలో ఆసక్తి సూచనలు కనిపిస్తున్నాయి. అదేసారి టాంజానియా సంబంధాలు మెరుగయ్యాయి. జపాన్, దార్—ఎస్—సలామ్‌కు, ఎండోలాకు నిపుణుల బృందాన్ని పంపింది. రైలుమార్గ నిర్మాణానికి సంబంధించిన సర్వేను చేపట్టడానికిగాను బ్రిటన్, కెనడా దేశాలు త్వరలో తమ వాటా డబ్బు యిస్తారని తెలుస్తున్నది. అందుకు డబ్బు ఎవరు పెట్టుబడి పెట్టినప్పటికీ ఆఫ్రికనుల కలనిజమయ్యే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

"మా కిప్పుడు చాలా సంతోషంగా ఉన్నది. నిజంగా పరిస్థితు లిప్పుడు మారుతున్నవి." అని టాంజానియా విదేశాంగ మంత్రి అన్నారు. రైలుమార్గ నిర్మాణానికి పరికరాలు యిచ్చే దేశాల జాబితాను ఏర్పాటుచేసేందుకు 4 ఆఫ్రికాదేశాల నాయకులు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది. వారి ఆధ్వర్యము పండితే, ఆఫ్రికా దేశాల స్నేహానికి పోటీపడుతున్న దేశాన్నీ సహాయపు ఒప్పందంలో సంతకాలు చేసేట్టు చూడటంలో వారు కృతకృత్యులు కావచ్చు.

(ఫోరం సర్వీసు)

సమితిలో చైనాకు సభ్యత్వం అవసరం

సర్వప్రతినిధి సభలో శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన

ఐక్యరాజ్య సమితి, అక్టోబర్ 13 : సమితి సర్వప్రతినిధి సభలో ప్రసంగిస్తూ భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ యిలా అన్నారు.

సమితిలో కమ్యూనిస్టు చైనాను గురించి ఆయన ప్రస్తావిస్తూ దీనిలో ప్రవేశానికి ఈ దేశం షరతులు విధిస్తున్నదన్నారు.

"సమితి కార్యకలాపాలు అన్నింటిలోను చైనాకు సభ్యత్వం ఇవ్వడం చాల అవసరం. ఈ విషయంలో ప్రతిపాదనలను మా ప్రతినిధివర్గం ఎప్పుడు బలపరుస్తూ వచ్చింది. ఇండోనేసియా ఈ ప్రపంచ సంస్థలో తిరిగి చేరడం కూడా అవసరం. అయితే సమితి సంస్థ బెదిరింపులకులొంగిపోయి, షరతులకు ఆమోదించిన పక్షంలో సంస్థ మనజాలదన్న విషయం కూడా సుస్పష్టం" అన్నారు స్వరన్‌సింగ్.

కొన్ని దేశాలకు గల ప్రాదేశిక విస్తరణ కాంక్ష, ఇతర దేశాల పట్ల గల ద్వేషం బల ప్రయోగానికి దారితీయడమే ప్రపంచంలో ప్రస్తుత సంక్షోభాలకు కారణమని ఆయన చెబుతూ మలేసియాలో ఇండోనేసియా సంఘర్షణను గురించి ఉదహరించారు.

"ఇండోనేసియాతో మైత్రి సంబంధాలు నెలకొల్పుకోవాలని మనం చిత్తశుద్ధితో వాంఛిస్తున్నాము.అ యితే శాంతి కాముక దేశమైన మలేసియా పట్ల మాకు సానుభూతి కలదు" అన్నారాయన.

సైప్రస్‌లో, సైప్రియట్‌లో తమ దేశ సార్వభౌమత్వాన్ని, స్వతంత్రాన్ని అణచివేసి, దేశవిభజనకు దారితీసే ఇతరత్రా జోక్యాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.

దశాబ్దాల క్రితం భారత్ కూడా ఇటువంటి విధానానికి గురియైన విషయాన్ని గురించి 1947 దేశవిభజనను ఆయన ప్రస్తావిస్తూ, మనం అందరం చూస్తున్న విధంగా దేశ విభజన కొత్త సమస్యలను కల్పించగలదన్నారు. అందువల్లనే సైప్రస్ స్వాతంత్ర్య సార్వభౌమాధిపత్యం పరిరక్షణలో సైప్రస్ ప్రభుత్వం చేస్తున్న కృషి పట్ల సానుభూతి కలదన్నారు.

అనంతరం చైనా, పాకిస్తాన్‌లతో భారత్ వివాదాలను గురించి శ్రీ స్వరన్‌సింగ్ ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

"గత కొద్ది మాసాలుగా శక్తివంతమైన రెండు పొరుగు దేశాలనుంచి మనం గడించిన అనుభవం ఈ రెండు దేశాలు ఇంకా సాయుధ సంఘర్షణను వాంఛిస్తున్నట్లు ఋజువు చేసింది. గత ఆరు నెలలో భారత్ రెండు సార్లు పాకిస్తాన్‌వలన దురాక్రమణకు ఎదుర్కొన్నది. అదే కాలంలో కమ్యూనిస్టు చైనా నుంచి శ్రీముఖాలను, తీవ్రమైన బెదిరింపులను ఎదుర్కొన్నది.

"పాక్ దురాక్రమణకు చైనా శ్రీముఖానికి మధ్య సంబంధం గలదనడం సుస్థిరమైన విషయం. ఈ దవుర్జన్య పూరితశక్తులు రెండూ మనం కట్టుబడివున్న ఉన్నత విధానాలను నమ్మి చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నట్లు కనబడుతున్నది. మన పొరుగున ఉన్న ఈ నియంతృత్వ దేశాలు మనం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధితో సాగిస్తున్న ప్రజాస్వామ్య జీవనాన్ని ద్వేషిస్తున్నట్లు కనబడుతున్నది.

"దురాక్రమణదారుని నేలెత్తి చూపడంలోను, దురాక్రమణకు గురియైన వారికి చేయూతనివ్వడంలోను సమితి అంతర్జాతీయ సమాజం విఫలం కావడం మాకెంతో నిరాశను కలిగించింది.

"ఆసియా, ఆఫ్రికా, లాటిన్‌అమెరికాలలోని ఇతర ప్రాంతాలలోనైనే మా విషయం కూడా శాంతి న్యాయం అంతర్జాతీయ అధికారం కోసం వివిధదేశాల ప్రామాణికతలో నలిగిపోతున్నది.

"ఏప్రిల్‌లో పాకిస్తానీ దాడులు ఆకస్మికంగా కచ్‌లోకి చొచ్చుకువచ్చినవి. ఆ తర్వాత భారీ శతఘ్నులతో భారత్ భూభాగంలోని కొన్ని స్థావరాలు ఆక్రమించుకున్నవి.

"భారత్ ఆత్మరక్షణ కృషి కొనసాగించినా యుద్ధ విస్ఫోటనకు ఎన్నడూ అనుమతించలేదు. శాంతికాముక ఇంటర్‌పోల్ కచ్ ఒప్పందం పై సంతకం చేసింది. అయితే ఈ ఒప్పందం మీద చేసిన సంతకాల సిరా ఆరకుండానే పాకిస్తాన్ కాశ్మీర్‌లోకి సాయుధ దుండగులను పంపి భారత్‌పై మళ్లీ పెద్దఎత్తున దాడి ప్రారంభించింది.

"భారత్ ఈ విషయం ఐక్యరాజ్య సమితి దృష్టికి తెచ్చింది. సాయుధ దుండగులు దవుర్జన్య చర్యలుకొనసాగిస్తున్నా, సుస్థిరమైన వాతావరణం నెలకొనగలదని శాంతికాముక సమితి పత్తిడి చేయగలదని ఆశాభావంతో పదిరోజులపాటు భారత్ వోపికపట్టినా ప్రయోజనం లేకపోయింది.

"ఈ సంఘర్షణ భారత్ కోరుకున్నది కాదు. వాస్తవానికి అన్ని దశలలోను సంఘర్షణను విస్తరించకుండా నిరోధించడానికి భారత్ శాయశక్తులా యత్నించింది. జోక్యతులయిద్ధ విరమణకు సమితి ప్రధాన కార్యదర్శి, భద్రతామండలి చేసిన విజ్ఞప్తికి సమ్మతిస్తూ సక్రమంగా సమాధానం పంపింది.

"ఈ వాస్తవాలను విస్మరించడంవల్ల భారత్ పాకిస్తాన్‌మధ్య సుస్థిర శాంతి నెలకొనడం సాధ్యం కాదు. అందువల్ల సందేహరహితంగా మా ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని నేను సుస్పష్టం చేయడం అవసరం. న్యాయశాస్త్ర రీత్యారాజ్యాంగబద్ధంగా, నైతికంగా, ప్రజాభిమతాలకి అనుగుణంగా జమ్ము కాశ్మీరు రాష్ట్రం భారత దేశంలో అంతర్భాగం. భారత్ వైఖరి ఇదే. ఈ వైఖరి ఇప్పటికీ కొనసాగుతుంది.

"పాకిస్తాన్ తన దవుర్జన్య పూరితమైన, దురాక్రమణ పూరితమైన విధానాన్ని కొనసాగించినా, బెదిరింపులో మమ్ము సమితికి గొనిపోయినా, మా ఉత్తర సరిహద్దులకు సంఘర్షణ విస్తృతం చేయడానికి యత్నించినా మేము ఆత్మరక్షణకు కృషి చేయడం కంటే వేరు మార్గం లేదు.

"అయితే పాకిస్తాన్ తన దురాశా పూరితమైన దృక్కులను మా భూభాగంలోనుంచి తప్పిస్తే, మా దేశప్రాదేశిక సమగ్రతను మతరహిత ప్రజా స్వామ్యాన్ని దెబ్బతీయడానికి యత్నించినట్లయితే అత్యంత మైత్రి పూర్వకంగా సహకార దృష్టిగలవి విదేశాల పరిష్కారానికి మేము సిద్ధమే."

చైనా ప్రవేశానికి గబన్, నైగర్‌ల విముఖత

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 12—ఐక్యరాజ్యసమితిలో చైనాను చేర్చుకొనటాన్ని, గబన్, నైగర్‌లు నిన్న వ్యతిరేకించాయి.

సమితిలో చైనా ప్రవేశాన్ని ఆపేక్షించిన వారికి, ఇటీవలగా పెకింగ్ నాయకులు ప్రదర్శించిన వైఖరులు ప్రోత్సాహకరంగా లేవని గబన్ విదేశాంగ మంత్రి శ్రీ కియాన్ ఎంగోన్ అన్నారు.

నైగర్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ శాంతియుత సహజీవనానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలను విస్మరించి, ఇతర దేశాల వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవటం పెకింగ్ కొనసాగించినంతకాలమూ, తమ దేశం సమితిలో చైనా ప్రవేశాన్ని సమర్థించదన్నారు.

పాకిస్తాన్‌కు నీటి సరఫరా నిలిపివేత

పంజాబ్ ప్రభుత్వానికి అధికారం లేదని రాష్ట్రమంత్రి ప్రకటన

చండీఘర్, అక్టోబర్ 13—సింధు నదీ జలాల ఒప్పందం క్రిందనే పశ్చిమ పాకిస్తాన్‌కు కాలువల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, అందుచేత ఆ సరఫరాను నిలిపివేయాలని నిర్ణయం తీసుకునే అధికారం పంజాబ్ ప్రభుత్వానికి లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ రిజాన్‌రామ్ నిన్న విధాన సభలో చెప్పారు.

పశ్చిమ పాకిస్తాన్‌కు నీటి సరఫరాను నిలిపివేయాలని కోరుతూ కమ్యూనిస్టులు ప్రతిపాదించిన సాధాన తీర్మానానికి జవాబుగా ఆయన పై విషయాన్ని తెలియజేశారు.

—:o:—

పంజాబీ సుబా ఏర్పాటుకు విముఖత

తమ అభిప్రాయానికి కట్టుబడివున్నామన్న శ్రీ రాంకిషన్ ప్రకటన

చండీఘర్, అక్టోబర్ 12 : భాషా ప్రాతిపదికపై పంజాబ్‌ను విభజించ రాదన్న తమ యిష్టాన్ని ప్రకటనకు తాము కట్టుబడి ఉన్నామని, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నిన్న రాష్ట్ర కాంగ్రెసు సంఘం కార్య నిర్వాహక వర్గ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

పంజాబీ సుబా సమస్యను పరిశీలించేందుకు కార్య నిర్వాహక వర్గం సమావేశమైంది.

గత అరవై సంవత్సరాలుగా ఏకంగా ఉండే పంజాబ్‌ను కాంగ్రెస్ సమర్థిస్తూన్నదనీ, యిప్పుడా విధానాన్ని మార్చుకొనటానికి కారణమేమీ కనిపించటం లేదని శ్రీ రామ్‌కిషన్ అన్నారు.

హిందీ, పంజాబీ విభాగాలుగా పంజాబ్‌ను గుర్తిస్తూ ప్రకటించిన ప్రాంతీయ సూత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అమలు చేయగలదని ప్రధాని, కేంద్ర మంత్రి వర్గ సంఘానికి సమర్పించే వినతిపత్రంలో పేర్కొనాలని శ్రీ రామ్‌కిషన్ అభిప్రాయ పడ్డారు.

రాష్ట్ర హోం మంత్రి శ్రీ దర్బారాసింగ్ ముఖ్యమంత్రిని సమర్థించినట్లు తెలుస్తున్నది.

పంజాబీ సుబా సమస్యపై రాష్ట్ర కాంగ్రెస్ అభిప్రాయాలను పొందుపరుస్తూ ఒక వినతి పత్రాన్ని తయారు చేసేందుకు, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ భగవత్ దయాల్ ఒక దశ సభ్య ఉపసంఘాన్ని నియమించారు. ఈ సంఘంలో శ్రీయుతులు మోహన్‌లాల్ (కన్వీనర్) రామ్‌కిషన్, దర్బారాసింగ్ ప్రభృతులు, కొందరు శాసన సభ్యులు ఉన్నారు.

—:o:—

కలకత్తా, అక్టోబర్ 13—నాడియా జిల్లాలోని పెహాట్టా పోలీసు స్టేషన్ అజ్మాంఖీ క్రింగల భారత సరిహద్దుగ్రామం నవరిచంద్రపుర్‌పై తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు నిన్న సాయంకాలంవరకు కాల్పులు జరిపాయని ఇక్కడకు అధికారయుతంగా తెలియవచ్చింది.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు: అక్టోబరు 15 శుక్రవారం— సాయంత్రం గం. 4.49 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది. 16 శనివారం మధ్యాహ్నం గం. 3.17 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం. 7.1 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు.

ప్రయాణాలకు: అక్టోబరు 15 శుక్రవారం. సాయంత్రం గం. 4.49 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. ఉదయం గం. 7.44 వరకు నక్షత్రం సామ్యం. (మిత్రయోగం మంచిది) తరువాత మంచిది (మహాయోగం మంచిది. 16 శనివారం— మధ్యాహ్నం గం. 3.17 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. ఉదయం గం. 7.1 వరకు నక్షత్రం మంచిది (వజ్రయోగం మంచిది కాదు. తరువాత మంచిది కాదు. (మద్గరయోగం మంచిది కాదు.)
(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

15.10.1965 శుక్రవారం

శక సం 1887 ఆశ్వయుజ మాసం 23

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు ఏర్పడతాయి. కోర్టు వ్యవహారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు చాలవరకు తగ్గగల సూచనలున్నాయి. భరణి నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రయోజనకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు కూడా లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ అభిప్రాయాలను అధికారులు అమోదిస్తారు. మృగశిర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశం లేదు. వృత్తి వ్యాపారాల్లో సామాన్యమైన వ్యవహారాలకు కూడా వ్యయ ప్రయాసలకు గురికావలసి వస్తుంది. ఆరోగ్యం అంత బాగా ఉండదు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం అనుకూలంగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు లూ దినం పూర్తి చేయడం మంచిది. ఉద్యోగంలో మీరు మొగమాటాలకు లొంగిపోవడం వలన శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. పుష్య మీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

ఈ దినం మీరు జరిపే వ్యవహారాలవల్ల కేవలం తాత్కాలికమైన ప్రతిఫలమే కాకుండా ముముందు కూడా తగిన ప్రయోజనం ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరుతాయి. ముఖా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి యిదివరకటికంటే బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు. చిత్తా నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

తులా

మీరు యేమి చేసినా తప్పు పడదామనే ఉద్దేశంతో కొంతమంది వ్యక్తులు వ్యవహరించడం వలన వృత్తి వ్యాపారాల్లో మీ మంచితనం యేమీ రాణించక పోవచ్చును. ఆరోగ్యం బాగానే ఉన్నా మానసికాందోళన కలుగుతుంది. విశాఖా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

వృశ్చికం

ప్రయిత్నించిన ప్రతి పనీ నెరవేరుతున్నట్లే కన్పిస్తుంది. కాని ఫలితం మాత్రం చేతికి అందదు. ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారమూ ప

భుట్టో పై శృంగభంగం

ఆఫ్రికా, ఆసియా దేశాల బృందంలో జరిగిన వైనం

సమితి, న్యూయార్క్, అక్టోబర్ 14 : ఆఫ్రో, ఆసియా దేశాల బృందాన్ని తన తరఫున సమావేశం అందులో ప్రసంగించాలనుకున్న పాక్ విదేశాంగ మంత్రి జెడ్. ఏ. భుట్టోకు విన్న ప్రతిఫలంగా గట్టి తిరస్కారం లభ్యమైంది.

ఈ బృందం సమావేశమై శ్రీ భుట్టో ప్రసంగాన్ని వినాలన్న ప్రతిపాదనను పాకిస్తాన్, ఇరాన్ వంటి దాని స్నేహితులూ చేశారని, యీ బృందానికి యీ నెల అధ్యక్షత వహించిన సైప్రెస్ యీ ప్రతిపాదనను త్రోసి పుచ్చిందని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తోంది.

ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం అనేది కేవలం ఒక దేశాధినేతను విడదానికే సంభవం అవుతుంది.

శ్రీ భుట్టో ఒక దేశాధినేత కాదు. అతను సభలకు నిత్యమూ హాజరవుతున్నా భుట్టో పాక్ విదేశాంగ మంత్రియే గనుక ఆఫ్రో సమావేశం కుదరదని సైప్రెస్ వివరించింది.

అంతేకాదు. ఆఫ్రో ఆసియన్ బృందం నిత్య సమావేశాలకు హాజరయిన శ్రీ భుట్టోకు ఆ సమావేశాలలో కాశ్మీర్‌పై కాని భారత్—పాక్‌ల వైరంపై కాని ప్రసంగించే హక్కు లేదు. ఆ సమావేశాలు, రోడీషియా సమస్యపై ఒక తీర్మానం రూపొందించాలనే ఉద్దేశంతో జరుగుతున్నాయి. గనుక ఆ ఒక్క విషయమే శ్రీ భుట్టో మాట్లాడాలి. అని కూడా తెలియ చేయ బడింది.



మన వైమానికులు తమ విధులు నిర్వహించి విశ్రాంతి తీసుకోడానికి తోడ్పడుతున్న విశ్రాంతిని సౌకర్యాలు ఎన్నెన్నో.

పశ్చిమ నైజీరియాలో హింసాకాండ: పలువురి మృతి

లాగోస్, అక్టోబరు 14 : పశ్చిమ నైజీరియాలో జరిగిన ప్రాంతీయ ఎన్నికల అర్వాత బహిరోజనాలు చెలరేగిన హింసాకాండలో నేటి వరకయినికి పెక్కుమంది మరణించారని వచ్చిన్నారు.

ఈ ఎన్నికలలో పోటీపడిన పక్షాలు రెండూ తమకే విజయం లభించిందని ప్రకటించాయి.

లాగోస్ వార్తలతో, నివాదాలుమీద ప్రజలు దోపిడీలు, గృహదహనాలు సాగించారు. ప్రాంతీయ రాజధాని అయిన ఇబదాన్ పరిసర గ్రామాలలో కూడా కర్ఫ్యూలు చెలరేగినట్లు వార్తలు అందాయి.

కర్ఫ్యూ ఉత్తరువును ధిక్కరించి లాగోస్ శివార్లలోని ముషిన్‌జిల్లాలో, ప్రజ్ఞ కులు, రాజకీయ నాయకుల ఇళ్ళపై దాడులు జరపగా, పోలీసులు, సైనికులు అక్కడకు హుటాహుటాన వెళ్ళారు.

హింసాకాండలో మరణించిన వారి సంఖ్య అధికారికంగా తెలియరాలేదని, అయితే చాలా మంది మరణించి ఉంటారని, గ్రామాల నుంచి ఇక్కడకు అలస్యంగా అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఎన్నికల ఫలితాలు రెండు రేడియో స్టేషన్లు రెండు రకాలుగా ప్రకటించటంలో ఉద్రిక్తత ప్రజ్వరిల్లింది.

నైజీరియన్ జాతీయ డెమొక్రాటిక్ పార్టీ విజయంపొందినదని రేడియో నైజీరియా చెప్పగా, ప్రతిపక్షమైన ప్రోగ్రెస్ గ్రాండ్ అలయన్స్ నెగ్గిందని, ప్రభుత్వ రేడియో ప్రకటించింది.

ఆంధ్రకు విద్యుచ్ఛక్తి

(1 వ పేజి తరువాయి)

పెట్టినట్లు శ్రీ నరసింగరావు వివరించారు.

ఇతర హెచ్. టి. విద్యుత్ వినియోగ దారులకు సరఫరా చేసే ధరకే మనకు సరఫరా చేయవలసిందిగా మండలి ప్రతినిధులు కోరాలని మద్రాసు, మైసూరులను మనం ఆ విధంగా సరఫరా చేశామని శ్రీ నరసింగరావు వివరిస్తూ, రేటు విషయం కొత్త సూత్రాల్ని అనుసరించాలని మైసూర్ ఆర్థిక నిపుణులు కోరుతున్నారని చెప్పారు.

ప్రస్తుతం 40 మెగావాట్ల విద్యుత్ కొరత ఉన్నప్పటికీ, నాల్గవ ప్రణాళిక మొదటి లేదా రెండవ సంవత్సరంలో మైసూరు నుంచి 100 మెగావాట్ల విద్యుచ్ఛక్తి పొందగలమని శ్రీ నరసింగరావు ఆశాభావం వ్యక్తపరిచారు. మైసూరులోని షాదాద్ నుంచి హైదరాబాదుకు సరాసరి లింక్ ఏర్పాటు చేసి హైదరాబాదు నగరానికి 50 మెగావాట్ల విద్యుచ్ఛక్తి తీసుకువచ్చే అవకాశం ఉన్నదని ఆయన వెల్లడించారు.

శరావతి జల విద్యుత్ ప్రాజెక్టు వల్ల మైసూరుకు విద్యుచ్ఛక్తి పుష్కలంగా లభించిందని, కావున, పొరుగు రాష్ట్రాలకు కొంత విద్యుత్ సరఫరా చేయడానికి వారు అంగీకరించారని శ్రీ రావు వివరించారు.

బెంగుళూరులో జరిగిన ఒక సమావేశంలో పాల్గొని వచ్చిన తర్వాత, ఇక్కడ లోటరీ క్లబ్‌లో ప్రసంగిస్తూ శ్రీ నరసింగరావు పై విషయాలు తెలియ జేశారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అభివృద్ధి పెంపొందించగలమని శ్రీ నరసింగరావు ఆశాభావం వ్యక్తపరిచారు. విద్యుచ్ఛక్తి అభివృద్ధికి మొదటి సంవత్సర ప్రణాళిక లగాయతు జరిగిన కృషిని ఆయన వివరించారు.

కొత్తగూడెం విద్యుత్ ప్రాజక్టుకు సంబంధించిన కొన్ని పరికరాలు పాకిస్తాన్‌లో దింపివేసినప్పటికీ, ఆ ప్రాజక్టు మొదటి విభాగం మూడవ ప్రణాళిక పూర్తి అయిన కొద్ది నెలలో ప్రారంభం కాగలదని శ్రీ నరసింగరావు విశ్వాసం వ్యక్తపరిచారు. అదే విధముగా సీలేరు ప్రాజక్టులో కూడా ఒక విభాగం ఉత్పత్తి ప్రారంభించగలదని ఆయన అన్నారు. రామగుండం థర్మల్ కేంద్రంలో బాయిలర్ శక్తిని కూడా పెంచగలమని, బహుశా నవంబర్ ఆఖరుకు మన పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

3వ ప్రణాళిక ఆఖరునాటికి 360 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కంటే ఎక్కువ ఉత్పత్తి చేయ సాధ్యంకాకపోవచ్చని, అయితే 4వ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఉత్పత్తి పెరగగలదని శ్రీ నరసింగరావు తెల్పారు.

4వ ప్రణాళికలో కేటాయింపు 250 నుంచి 200 కోట్ల రూపాయలు తగ్గించినా 10 వేల గ్రామాలకు విద్యుద్దీకరణ సాధ్యమేనని శ్రీ నరసింగరావు అన్నారు.

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి డెట్కు కొరత వెచ్చించవలసినట్లు ఆయన వెల్లడించారు.

ఏ బంట్లు కావలెను

కావలసిన కావలసిన పర్సెంటేజ్ ఏజెంట్లు, కావలెను. అర్జీలు మైసూరు పట్టణము, మంత్రి గారికి, పంపి కాంపెన్సుకు వ్రాయండి.

Roman knitting Works (Regd)
Ludhiana—20



ఇంక యథావిధిగా పట్టాలు కురియును

ఔను ! సహజంగా వర్షాకాలం సక్రమంగా ఆరంభ మగును. కాని ఒక్కొక్క స్థలమందు సకాలంలో కావలసినప్పుడు వర్షముకురిస్తేనే వ్యవసాయానికి లాభకరం. కిర్లోస్కర్ ఎన్.డబ్లియు. 2 పంపు సహాయమున మీ అగత్యతానుసారం నీటి సరవరాచేసి రూడిగా సంవత్సరమంతా సమృద్ధిని పొందండి. ఈ పంపు ఎక్కువ నీటిని పీల్చగలిగినప్పటికిన్ని విద్యుచ్ఛక్తిగాని లేక మూలగాని బర్చు తక్కువ యగును. 5 హెచ్.పి. ఇంజన్ జోడించిగాని లేక బెల్టువల్ల నడపబడిగాని దీనిని వాడవచ్చును.

ఎన్.డబ్లియు. 2 పంపు
సైజు : 3"× 2½"
మోటార్: 3 మరియు 5 హెచ్.పి.

STUSA KTI 12/63

కిర్లోస్కర్

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సాంగ్లి.

చైనా, క్యూబాలకు జకార్తా నిరసన

సేనా నాయకుల మృతికి సంతాపం తెలుపనందుకు: కొత్త కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటుకు సుకర్ణో యోచన

సింగపూర్ అక్టోబర్ 14 :

ఇండోనేసియాలో ఒక కొత్త తీరు కమ్యూనిస్టు పార్టిని, ఇప్పుడున్న దాని స్థానే వ్యవస్థీకరించాల్సిన అగత్యాన్ని ఇండోనేసియా అధ్యక్షులు సుకర్ణో, రక్షణమంత్రి నాసుతియన్‌లు యిరువురు అంగీకరించారు. ఈ నాయకు లిరువురు ఇటీవలి విఫలమైన తిరుగుబాటులో చైనా వహించిన పాత్రను పురస్కరించుకుని దానిని మందలించారు

దేశంలో ప్రస్తుతం ఉన్న కమ్యూనిస్టు పార్టిపై మితవాద వర్గాల ఆగ్రహావేశాలు ఉధృత మవుతున్న తరుణంలో యీ కొత్త పార్టీ ఏర్పాటు ఆవశ్యకతను సుకర్ణో, నాసుతియన్‌లు గుర్తించారు.

ఈ కొత్త పార్టీలో శ్రీ అయిదిత్‌కు స్థానం వుండదు.

ఇది ఇలా ఉంచి, శ్రీ సుకర్ణో చైనా రాయబారిని పిలువనంపి, ఆ దేశం, ఇటీవల తిరుగుబాటు నణిచివేసే యత్నంలో మరణించిన ఆరుగురు సేనా నాయకుల అంత్యక్రియలకు హాజరయ్యే నిమిత్తం ప్రతినిధిని పంపలేదన్న విషయం గుర్తు చేశారు. అంతేకాదు. చైనా తన రాయబార కార్యాలయం మీది పతాకాన్ని సంతాప సూచకంగా, సగం వరకూ మాత్రమే ఎగరవేసే ఆచారాన్ని పాటించలేదన్న విషయం కూడా శ్రీ సుకర్ణో చైనా రాయబారిని అడిగారు.

చైనాతో తన సంబంధాలపై పునరాలోచించుకోవాలని ఇండోనేసియా అనుకుంటున్నట్లు మలేసియా రేడియో ప్రకటించింది.

చైనాతో పాటు క్యూబా కూడా, ఆరుగురు సేనా నాయకుల వధ పట్ల సంతాపాన్ని ప్రకటించలేదు. పతాకాన్ని దించివేయడం, అంత్యక్రియలకు ప్రతినిధి పంపడం అనే రెండు సంప్రదాయాలు క్యూబా చేయలేదన్న విషయం శ్రీ సుకర్ణో అధికారికంగా క్యూబా రాయబార కార్యాలయానికి తెలిపారు.

ఈ రెండు దేశాల కార్యాలయాలకు ఇండోనేసియా నిరసన పత్రాలు అందజేసినట్లు మలేసియా రేడియో ప్రకటించింది.

అంతకు పూర్వం జకార్తా వీధుల్లో కమ్యూనిస్టు నాయకుడు డి. ఎన్. అయిదిత్ 'చైనా ఏజంట్' అంటూ పెద్ద పెట్టున యువజన వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి.

—o:o—

అదనపు భూమిశిస్తు చట్టంపై హైకోర్టు తీర్పు

సుప్రీం కోర్టుకు అప్పీలు విషయమై రాష్ట్ర ప్రభుత్వ యోచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 13 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ సాయంత్రం తమ బసలో అదనపు భూమిశిస్తు చట్టము విషయములో ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు ఇచ్చిన తీర్పు వల్ల ఏర్పడిన పరిస్థితులనుగూర్చి ఉన్నత స్థాయిసమావేశములజరిపారు. ఈసమావేశానికి రెవిన్యూమంత్రి శ్రీ నూతన రామచంద్రారెడ్డి, చీఫ్‌సెక్రటరీ శ్రీ కె. యస్. అనంతరామన్ ప్రభృతులు హాజరైనారు.

సుప్రీంకోర్టుకు అప్పీలు దాఖలుచేసే విషయము ప్రభుత్వము పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

విషాహారం వలన 120 మంది కి అస్వస్థత

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: విషాహారం తిన్నందువలన స్త్రీలు, పిల్లలతోసహా ఇరవై 120 మందిని గత 24 గంటలలోను యిక్కడ ఆస్పత్రిలో చేర్చారు.

వీరిలో పది మంది పరిస్థితి ప్రమాదభరితంగా ఉన్నది. విషం కలిసిన తిపివస్తువులు అమ్మినాడనే అనుమానంతో ఒక వర్తకునిపై పోలీసులు కేసు పెట్టారు. ఆ వస్తువుల నమూనాలను పరిశోధనకై పంపారు. ఇంత వరకు ఎవరిని అరెస్టుచేయలేదు.

కంపోస్టు ఎరువుల సత్వర ఉత్పత్తి, పంపిణీలకు చర్యలు

అడవులనుంచి ఆకు ఎరువులను కొనిపోవటానికి రైతులకు అనుమతి; రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 14:

కంపోస్టు ఎరువులు పచ్చిఆకు ఎరువుల ఉత్పత్తి, పంపిణీలను త్వరితరం చేసేందుకు, సత్వర చర్యలు తీసుకోనబడుతున్నాయని, రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు

రసాయన ఎరువుల సరఫరాను పరిశీలించేందుకై కొంతకాలంక్రితం నియమించబడిన అధికారుల సంఘాన్ని, రసాయన ఎరువుల కొరత కారణంగా, రాష్ట్రంలోని అడవుల నుంచి పెద్ద ఎత్తున పచ్చిఆకు ఎరువుల అవసరాలు ఎదుర్కొనే అవకాశాలను గురించికూడా పరిశీలించవలసినదిగా అదేశించటం జరిగింది.

రాష్ట్రానికి 6.31 లక్షల టన్నుల ఎరువులు అవసరమై ఉండగా 1.5 లక్షల టన్నులు మాత్రమే కేటాయించబడినాయి.

అడవులనుంచి పచ్చిఆకు ఎరువులను తట్టలలో తీసుకునిపోవటానికి రైతులకు అనుమతి ఇవ్వబడిందని, అయితే బళ్లమీద ఆ ఎరువులను కొనిపోనివ్వాలని ప్రతిపాదించబడిందని, ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

వ్యవసాయ అవసరాల కోసం, కంపోస్టు సరఫరాను త్వరితరం చేయవలసిందిగా రాష్ట్ర కంపోస్టు అధికారికి ఆదేశాలివ్వబడినాయి.

నగరంలోని ఇళ్ల పెరుడులలో కాయగూరల పెంపకాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు గైకొనబడుతున్నాయి. ప్రస్తుతం దాదాపు 15 వేల ఇళ్లలో ఇలా కాయగూరల పెంపకం జరుగుతున్నది.

కాయగూరల పెంపకానికి మురుగునీరు సరఫరాను పెంచవలసిందిగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం కోరిందని అధికార ప్రతినిధి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టును అభివృద్ధి చేయటానికి 80 బుల్‌డోజర్లను కొనుగోలు చేసేందుకు అవసరమైన విదేశీ మారకాన్ని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని అధికార ప్రతినిధి చెప్పడింపారు. ఇందులో 50 రష్యా నుంచి, 30 అమెరికా నుంచి వస్తున్నవన్నారు.

అయితే ప్రాజెక్టు క్రింది 6.31 లక్షల ఎకరాల భూమి అభివృద్ధికి 231 ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు అవసరమని ఆయన అన్నారు. అందుచేత మిగతా బుల్‌డోజర్లు, ట్రాక్టర్లు కొనుగోలుకు అవసరమైన విదేశ మారకం విడుదల కేంద్రానికి వస్తు చెప్పుటానికి, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదన్నారు.

1966 జూన్ నాటి కెల్లా 6.5 లక్షల ఎకరాలకు నీరు లభిస్తుందని ఆయన చెప్పారు.

—o:o—

లైడ్, స్కాట్‌లాండ్, అక్టోబర్ 14 : బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్, ఎలిజబెత్ రాణిని కలుసుకొనటానికి, నిన్న అనుకోకుండా యిక్కడకు వచ్చారు.

రొడీషియా స్వాతంత్ర్యం విషయంలో ఏర్పడిన విషమ పరిస్థితిని గురించి, సంప్రదించటానికే శ్రీ విల్సన్ యిక్కడకు వచ్చారని అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

దేశ చరిత్రలో యుద్ధ నిర్వహణ శకం

శ్రీ గోపాలరెడ్డి వివరణ

విజయవాడ, అక్టోబరు 13: భారతదేశం నేడు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నాయకత్వాన మూడు శకంలో ప్రవేశించింది. ఇది దేశ రక్షణకు యుద్ధనిర్వహణయుగం. పాకిస్తాన్, చైనాలతో మన సమస్యలు పరిష్కారం కావటానికి యుద్ధనిర్వహణ చాలా కాలం సాగించవల్సిన అవసరం ఏర్పడవచ్చు. అందువల్ల ప్రజలందరు అన్ని రకాల త్యాగాలకు సిద్ధంగా ఉండాలని పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ ఉపనాయకులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి యీ సాయంకాలం విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటీ అధ్వర్యాన అన్నారీ పార్కులో జరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

సిటీ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు స్వాగతం పలికారు. అనేక మంది ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ గోపాలరెడ్డికి పుష్పమాలలు సమర్పించారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావు, విద్యార్థి సంఘ ప్రతినిధులు శ్రీయుతులు శంకరశర్మ, గోపాలకృష్ణమూర్తి కూడా ప్రసంగించారు.

శ్రీ గోపాలరెడ్డి తమ ప్రసంగంలో గాంధి శకం స్వాతంత్ర్యసాధన శకం అని, నెహ్రూ శకం ప్రణాళిక బద్ధంగా దేశాభివృద్ధి కృషి శకం అని, శ్రీ లాల్‌బహదూర్ శకం దేశ రక్షణకు యుద్ధ నిర్వహణ శకం అని వివరించారు. బ్రిటిష్‌వారుండగా సంవత్సరానికి సైన్యానికి 200 కోట్ల రూపాయలు మనం ఖర్చు పెట్టేవారమని స్వాతంత్రం రాగానే 100 కోట్లకు తగ్గించాలని నిర్ణయించుకున్నాం అని అయితే పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్ పైకి రావటంతో ఆ నిర్ణయం అపాల్సివచ్చిందని అన్నారు. చైనా మనపైకి వచ్చింతరువాత యుద్ధ ఖర్చు 600 కోట్ల వరకు పెరిగిందని, ప్రస్తుతం 900 కోట్ల ఖర్చు పెడుతున్నామని, పార్లమెంటులోని ముస్లిం లీగు కమ్యూనిస్టు పార్టీలతోసహా అన్ని పార్టీలు యుద్ధ ఖర్చు 1500 కోట్లకు పెంచాలని, దేశరక్షణ మన ప్రథమ బాధ్యత అని హెచ్చరించాయన్నారు. పాకిస్తాన్ అమెరికా నుండి ఆధునిక ఆయుధాలు, టాంకులు సంపాదించి మనకన్న బలవత్తరమైన యుద్ధ సామగ్రి సేకరించినా మనసైనికులు పై చెయ్యి అనిపించుకొని విజయం సాధించారన్నారు.

దేశంలో అనంతమైన చైతన్యం వెల్లివిరిసిందని, యీ నవచైతన్యాన్ని దేశ రక్షణకు దేశాభ్యుదయానికి సద్వినియోగం చేసుకోవాలని ఉద్బోధించారు. ఆహారం విషయంలో పిడుపు అలవర్చుకోవాలని, నిండులు ఆర్భాటాలు ప్రస్తుతం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ మల్లెంపాటి శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

న్యూయార్క్‌కు పాటిల్ ఆగమనం

అమెరికన్ నాయకులతో చర్చలకు ఏర్పాటు

న్యూయార్క్, అక్టోబర్ 14 : భారత్—పాక్‌ల వైరంలో భాగల చైనాలో అమెరికాకు వివరించే నిమిత్తం ప్రధాని శాస్త్రి ప్రత్యేక దూతగా నియమితులైన భారత రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడకు చేరుకున్నారు.

నేడు వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళామని ఆయన విలేకరులకు చెప్పారు.

వాషింగ్టన్‌లో అయన ఉపాధ్యక్షులు హ్యూబర్ట్ హంఫ్రీ, విదేశాంగ మంత్రి డీన్ రస్క్, రక్షణ మంత్రి మక్‌నమారాలతో సహా అమెరికన్ ప్రభుత్వ నాయకులతో చర్చలు జరుపుతారు. చర్చలకు ఏర్పాట్లు శ్రీ బి. కె. నెహ్రూ చేశారు.

వీళ్ళితే అమెరికా వ్యవసాయ శాఖ మంత్రి ఆర్విల్ ఫ్రీమన్‌ను కూడా తాము కలుసుకుంటామని పాటిల్ అన్నారు.

అమెరికాలో వారం రోజుల పాటు ఉన్నాక, ఆయన, అనేక దక్షిణ అమెరికా దేశాల పర్యటనకు వెళ్తారు.

బ్రెజిల్, అర్జెంటైనా, బొలీవియా మున్నగు అనేక దేశాలు కార్యక్రమంలో ఉన్నాయి.

అటు తర్వాత ఆయన తిరిగి వాషింగ్‌టన్ వస్తారు. అప్పటికి శస్త్రచికిత్సానంతరం పుష్టత పొందుతున్న శ్రీ జాన్సన్‌ను ఆయన కలుసుకుంటారు.

ఫ్రీమన్ లండన్ పయనం

లండన్, అక్టోబర్ 14 :

భారత్‌లో బ్రిటిష్ హై కమిషనర్ శ్రీ జాన్ ఫ్రీమన్, కరాచీలో హైకమిషనర్ సర్‌మారిస్ జేమ్స్ వచ్చేవారం, సంప్రదింపుల నిమిత్తం లండన్ వస్తారని, కామన్వెల్త్ సంబంధాల కార్యాలయం నిన్న ప్రకటించింది.

సాంకేతిక విద్యా సంస్థలచే రక్షణ ఉత్పత్తుల నిర్వహణ

—శ్రీ చాగ్లా ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 :

దేశంలోని అయిదు సాంకేతిక విద్యాసంస్థలు, రక్షణశాఖ సహకారంతో, రక్షణోపకరణ ప్రాజెక్టులను చేపట్టాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడిక్కడ అన్నారు.

ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న పరికరాలప్రాయో పైప్‌లను కూడావారు లభి వృద్ధి చేయాలని శ్రీ చాగ్లా అన్నారు.

భారత సాంకేతిక విద్యాసంస్థల మండలి లయిదవ సమావేశములో ప్రసంగిస్తూ అశాంతికరంగా ఉన్న 'పేరు విరమణ'ను ఆయన ప్రస్తావించారు. శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, సాంకేతిక ప్రవీణులు, రక్షణ యంత్రాలు సిద్ధితు నిర్వహణలో ప్రత్యేకమైన పాత్ర నిర్వహించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీ చాగ్లా ఇంకా ఇలా అన్నారు : "పేరు విరమణ ఏర్పడిందని, మనం ఇప్పుడు భావించవలసి ఉంటికాని, పాకిస్తాన్ ఈ పేరు విరమణనుగౌరవించటంగానీ,లక్ష్యపెట్టటంగాని చేయటంలేదు. ప్రతిరోజు పేరువిరమణ ఉల్లంఘనలు జరుగుతున్నాయి. దీన్ని బట్టి ఈ ప్రమాదం ఇలాగే ఉనంతంగా కొనసాగుతుందనిపిస్తున్నది.అందువల్ల, దేశంలో జరుగుతున్న ప్రతి కార్యక్రమాలలోను, దేశ రక్షణను ఉపయుక్తతను ప్రధానంగా పరిశీలించవలసి ఉంటుంది".

దేశీయమైన సాంకేతిక పరిజ్ఞానం మీదనే ఆధారపడి, యంత్రాల దిగుమతిపై ఆధారపడకుండా, వ్యవహరించవలసిన సమయం ఆసన్నమైందని, కేంద్ర విద్యా మంత్రి అన్నారు. దేశంలోనే యంత్రాలను, పరికరాలను తయారుచేయటానికి, సాంకేతిక నైపుణిని సమీకరించాలని ఆయన చెప్పారు.

ఇంజనీర్లు, సాంకేతికజ్ఞులు మిదిలైన వారి అవసరము ఎక్కువ అవుతున్నందున, భారత సాంకేతిక విద్యాసంస్థలను విస్తృతం చేయవలసిన అవసరము ఉన్నదని శ్రీ చాగ్లా చెప్పారు. విద్యార్థులు పడి పోకుండా ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకునేందుకు మనం సిద్ధంకావాలని, సాంకేతిక ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు, సంస్థలు ఉపాధ్యాయుల శిక్షణ అనుకూలం నిర్వహించాలని ఆయన అన్నారు.

ఇదంతా త్రుటిలోకూడిన పని అనీ, అయితే దేశంకోసం ప్రాణాలర్పిస్తున్న యువకులను సుశిక్షితులనిస్తూనాకి కనీసంగా మనం చేయ గలిగింది ఇదేనని ఆయన చెప్పారు.

రక్షణ రంగంలో, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు అనుకూలం కల్పించుటానికి, సాంకేతిక విద్యాసంస్థలు సంబంధిత రక్షణ శాఖలు, అధికారులతో సంప్రదించటం చేశామని, అధికారులతో తెల్పారు.

ప్రత్యేకమైన ప్రాజెక్టులలో మూడు రంగాలలోను అనుసరిస్తూ అభివృద్ధి సిద్ధాంతి సాంకేతిక విద్యాసంస్థలు, శిక్షణ సంస్థల స్థితిలో ఉన్నాయి.

దురహంకార పూరితమైన చైనా సామ్రాజ్య తత్వం

యూ ఎన్ ప్రపంచానికి ప్రమాదకరమని శ్రీ చాగ్లా హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 13 : కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యతత్వం "విద్రోహపూరితమైనది, దురాక్రమణపూరితమైనది, దురహంకారపూరితమైనదని" కేంద్ర విద్యా మంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా నేడుపేర్కొంటూ, మనదేశం దీనిని ప్రతిఘటించి పోరాడాలన్నారు.

ఎప్పటికైనా ప్రపంచాన్ని ఏలాలని చైనా సామ్రాజ్యవాదులు ఆశిస్తున్నారని, ఇతర దేశాలను విస్తరణం ఎగుమతి చేయగోరుతున్నారని, ఈ సామ్రాజ్యతత్వం ప్రమాదభరితమని ఆయన అన్నారు.

ఆరబ్‌రాజ్యాల సమాఖ్య దౌత్యకార్యాలయం ప్రముఖుల మానవార్థిక "ఆల్—ఆరబ్" నాల్గవ వార్షికోత్సవ సందర్భంలో శ్రీ చాగ్లా మాట్లాడుతూ, నమస్త దేశాం అర్థిక సామ్రాజ్యతత్వం కూడా ఇంతటి ప్రమాదకరమైనదని చెప్పారు.

పాకిస్తాన్ దురాక్రమణ విషయంలో భ్రష్టతామండలిలో జోర్డాన్ అవలంబించిన వైఖరికి శ్రీ చాగ్లా విచారం వెలిబుచ్చారు.

రష్యారు పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

బి. వి. సుబ్బారెడ్డి, వెంకట సుబ్బయ్యగార్లకు స్థానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 12 : రష్యాలోని ఎనిమిది ఆసియా రిపబ్లిక్‌లకు వెళ్లే భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గం ఏడుగురు మంత్రులతోను ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి, శ్రీ పి. వెంకట సుబ్బయ్యకు స్థానం ఇచ్చారు.

ఈ ప్రతినిధివర్గానికి పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాగారు కన్వీనరు సహకారిగా ఉంటారు.

వీరు ఉజ్బెక్, కజక్, తదితర ముస్లిం ఎనిమిది ఆసియా రిపబ్లిక్‌లలో 15 రోజులు పర్యటిస్తారు.

అడిస్ అబాబాలో రాష్ట్రపతికి వీడ్కోలు

ప్రత్యేక విమానంలో స్వదేశానికి పయనం

అడిస్ అబాబా, అక్టోబర్ 13 : ఇథియోపియాలో నాలుగురోజుల పర్యటన ముగించుకొని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి రాత్రి 8 గంటలకు ఇక్కడనుంచి స్వదేశానికి బయలుదేరారు.

విమానాశ్రయానికి రాష్ట్రపతివెంట ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ వచ్చారు.

ఇథియోపియా రాజకుటుంబ సభ్యులు, ప్రభుత్వ ప్రముఖులు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

ఇథియోపియా సైనికదళం గౌరవ వందనం సమర్పించింది. వాద్యబృందం ఉభయ దేశాల జాతీయగీతాలను ఆలాపించింది.

రాష్ట్రపతి, చక్రవర్తి, హెయిలీసెలాసీతో కరచాలనంచేసి, తమకు లభించిన ఆదర సత్కారాలకు కృతజ్ఞత తెలిపారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో స్వదేశానికి వస్తున్నారు.

బెచూనా లాండ్‌కు వచ్చేయేడు స్వాతంత్ర్యం

లండన్, అక్టోబర్ 13 : దక్షిణఆఫ్రికాలో ధర్మకర్తృత్వ పాలనలోని బెచూనాలాండ్‌కు స్వాతంత్ర్యం ప్రదానం చేయటానికి బ్రిటన్ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు నేడిక్కడ ప్రకటన వెలువడింది.

అదనపు భూమిశిస్తు చట్టంపై హైకోర్టు తీర్పు

సుప్రీం కోర్టుకు అప్పీలు విషయమై రాష్ట్ర ప్రభుత్వ యోచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 13 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ సాయంత్రం తమ బసలో అదనపు భూమిశిస్తు చట్టము విషయములో ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు ఇచ్చిన తీర్పు వల్ల ఏర్పడిన పరిస్థితులనుగూర్చి ఉన్నత స్థాయిసమావేశములజరిపారు. ఈసమావేశానికి రెవిన్యూమంత్రి శ్రీ నూతన రామచంద్రారెడ్డి, చీఫ్‌సెక్రటరీ శ్రీ కె. యస్. అనంతరామన్ ప్రభృతులు హాజరైనారు.

సుప్రీంకోర్టుకు అప్పీలు దాఖలుచేసే విషయము ప్రభుత్వము పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

ఇప్పుడు బాల్చీనిండా వున్న బట్టలను 15 పైసలకే తెల్లగా చేసుకోండి



క్రొత్త 1 గ్రామ్ అల్యూమినియమ్ ఫాయిల్ ప్యాకెట్‌లోనున్న టినోపాల్‌ను మీరు వాడి చూశారా ? ప్యాకెట్‌కు ఇంచుమించు 15 పైసలు ఖర్చు మాత్రమే అవుతుంది. మరియు అది బాల్చీ నిండానున్న బట్టల నన్నిటిని — షర్టులు, చీరలు, రవికలు, బ్రౌజర్లు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలైన వాటిని తెల్లగా చేయును. టినోపాల్ వైజ్ఞానిక పద్ధతిలో, హాని కలుగకుండా, నూలు మరియు ర

వర్షబాధితులకు ఆర్థిక సహాయం

హైదరాబాద్ కార్పొరేషన్ స్థాయీ సంఘం చే సొమ్ము మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14 : స్థానిక నగర పాలక సంఘం స్థాయి సంఘం మొన్న శుక్రవారం శ్రీ జగ్‌జీవన్ పెద్దాపెద్ద జైస్వాల్ అధ్యక్షతన సమావేశమై, ఇటీవల వర్షాలతో దెబ్బ తిన్నవారి సహాయార్థం, 25 వేల రూపాయలు మంజూరు చేశారు.

నగర పాలక సంఘం, సభ్యసభ్య సంఘం ఈ మొత్తాన్ని మంజూరు చేసిన విషయం విదితమే. అయితే అది మంజూరైన వెంటనే సంఘం నిధులు లభ్యం కాలేదు. అందుచే స్థానికంగా సంఘం వారు వినియోగించడానికి అక్కడ మిగుళ్ల నుంచి ఈ సొమ్ము కేటాయించారు.

వర్ష బాధితుల సహాయ సంఘం వారు మొత్తాన్ని బాధితులకు పంపిణీ చేస్తారు.

కలకత్తా, మద్రాసు పద్ధతులలో రాష్ట్రంలో రేషనింగ్ అమలు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13: రేషనింగ్ అమలు జరుగుతున్న విధానం గురించి పరిశీలించేందుకై ఆంధ్ర రేషనింగ్ డైరెక్టరు శ్రీ దుర్గిరెడ్డి కలకత్తాకు రేపు బయలు దేరుతున్నారు.

ఇప్పటికే రేషనింగ్ ప్రవేశ పెట్టబడిన కలకత్తా, మద్రాసు నగరాలను ఆయన సందర్శిస్తారు.

మద్రాసునుండి తిరిగి వచ్చిన పిమ్మట కలకత్తా, మద్రాసు నగరాలలో రేషనింగ్ అమలు జరుగుతున్న విధానం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించగలమని ఆంధ్ర పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ శ్రీ కురేషి తెలియజేశారు.

తాము సమర్పించే నివేదికనుపరించే జంటనగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్‌లు, విశాఖపట్నంలోను రేషనింగ్ ప్రవేశ పెట్టబడగలదని శ్రీ కురేషి అన్నారు.

శ్రీ కురేషి కలకత్తాలో 6 రోజులు ఉంటారు. కలకత్తా, మద్రాసు నగరాలలో రేషనింగ్ విజయవంతంగా అమలు జరుగుతున్నదనీ, ఆ విధానాన్ని పరిశీలించి రేషనింగ్ విషయంలో మన అనుభవాలు బాగుంటుందని ఇటీవల హైదరాబాద్‌వచ్చినప్పుడు కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన సూచన అనుసరించి శ్రీ కురేషి యిప్పుడీ పర్యటన జరుపుతున్నారు.

జంట నగరాలలో రేషనింగ్ అమలుకై ఒక ప్రధానాధికారిని త్వరలో నియమించటం జరుగుతుందని డైరెక్టర్ తెలియజేశారు. రేషనింగ్ కార్డులు జారీచేయటంలో అనంత శ్రద్ధ తీసుకోవటం జరుగుతుందనీ, అతిథులు వచ్చినప్పుడు అవసరమైనవారికి తాత్కాలిక కార్డులు జారీ చేయటం జరుగుతుందనీ శ్రీ కురేషి ప్రకటించారు.

—:o:—

రాష్ట్రంలో అధిక ఆహారోత్పత్తి

ప్రభుత్వానికి గుంటూరు జిలా రాయబార వర్గం సూచనలు

హైదరాబాద్, అక్టోబర్ 13: గుంటూరు జిల్లాసమితి అధ్యక్షుడు శ్రీ మేదూరి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డి, శాసనసభ్యులు శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, నేదురుమల్లి శ్రీకృష్ణ, సన్నపనేని వెంకట్రావు, వెదిగళ్ల సత్యనారాయణ ప్రభృతులు పదిమందితో కూడిన రాయబార వర్గం నేడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, అటవీ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డిగార్లను కలిసి కొనసాగుతున్న దేశ అత్యవసర పరిస్థితులలో సస్యాభివృద్ధికి అమలు చేయవలసిన సూచనలు కొన్ని చేశారు.

వారు చేసిన సూచనలలో కొన్ని ముఖ్యమైనవి ఈ క్రింది విధంగా ఉన్నాయి: గ్రామాలవారీ రైతులు, పంటల సర్వేజరుగుతూరుచేయాలి. రైతులకు ఎరువులు, సకాలంలో సరఫరా చేయాలి. రైతులకు ధాన్యానికి సబబైన ధరలను నిర్ణయించాలి. ఎరువుల సరఫరాలో ప్రజలు ఫిర్యాదుచేస్తే, వాటిపై వెంటనే చర్య తీసుకోవాలి. అధికోత్పత్తికి రైతులకు ఆర్థిక సహాయంకూడా చేయాలి. బంజరు భూములను సైనికులకు, భూములు లేని నిరుపేదలకు కేటాయించాలి. సకాలంలో నీటిని, విద్యుచ్ఛక్తిని పంటభూములకు అందుబాటులోచేయాలి. గ్రామీణ స్వచ్ఛందసేవ రథాలను పునర్నిర్మించాలి. ముగ్గురుపోరుడల పనులుకూడ సత్వరం జరిపించాలి. 1966 జూన్ నాటికి నాగార్జునసాగర్ క్రింద నీరు రైతులకు అందజేయాలి. గ్రామాలలో లోటు ప్రాంతాలలో చౌకదుకాణాలద్వారా ఆహార సరఫరాచేయాలి. లక్షణనిధి పనులన్నిటిలో సమన్వయం కూడాలి. నాగార్జునసాగర్ ప్రాజక్టు రాష్ట్రంలోని ఇతర మధ్యరకం, చిన్న రకం ప్రాజక్టులు త్వరలో పూర్తిచేయడానికి కేంద్ర సహాయాన్ని రాష్ట్రప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోవాలి.

అన్ని ఎక్కాలలోకూడిన ఈ రాయబార వర్గంవారు గుంటూరుజిల్లాలో ఇటీవలనే పర్యటించి పంటల పరిస్థితిని తెలిసికొన్నారు.

హైదరాబాదు, అక్టోబర్ 14 : భారత నైసర్గిక దళం ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ అర్జన్‌సింగ్‌కు రేపు సాయంత్రం 5 గంటలకు ఇక్కడ నిజాం క్లబ్‌లో ఆంధ్ర ప్రదేశ్ పంజాబీయులు వారు సన్మానం చేస్తారు.

భారత్ సందర్శనకు హైలీసెలాసీ అంగీకారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : భారత సందర్శనకు ఇథియోపియన్ రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆహ్వానాన్ని, ఇథియోపియా చక్రవర్తి హైలీ సెలాసీ అంగీకరించారు.

ఇథియోపియాలో రాష్ట్రపతి నాలుగు రోజులపాటు పర్యటించిన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం వెల్లడైంది.

వీరమాత వితరణ

యావదాస్తి జవానుకు బహూకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : సాయుధ దళాల పనిచేస్తున్న ఇద్దరు జవాన్ల తల్లి ఒకామె, 4,000 రూపాయల విలువైన తన భూమిని, వికలాంగుడైన జవాన్‌కు బహూకరించాలనుకున్నారు. శ్రీమతి జక్కీ అనే ఆమె, ప్రధాని శాస్త్రిని విన్న కలుసుకుని, భూమి తాలూకు పత్రాలు అందజేసింది. అంబాలాజిల్లాలోని పేజీలను అందజేసింది. అంబాలాజిల్లాలోని బౌరంగాబాద్‌లో ఆ భూమి ఉంది.

శ్రీమతి జక్కీ అనే ఆమె, ప్రధాని శాస్త్రిని విన్న కలుసుకుని, భూమి తాలూకు పత్రాలు అందజేసింది. అంబాలాజిల్లాలోని పేజీలను అందజేసింది. అంబాలాజిల్లాలోని బౌరంగాబాద్‌లో ఆ భూమి ఉంది.

నాగార్జున కళాకేంద్రం

విజయవాడ, అక్టోబర్ 13 : విజయవాడ 'నాగార్జున కళాకేంద్రం' స్థాపన తలపెట్టిన ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం దేశ అత్యయిక పరిస్థితుల దృష్ట్యా రద్దుచేసి 1965—66 సంవత్సరానికి కొత్త కార్యవర్గాన్ని నిర్మాణం చేపట్టుకున్నారు. శ్రీ దుల్లా కృష్ణమోహనరావు (అధ్యక్షులు), శ్రీ శిరిపురపు జ్వాలాలాల్ (కార్యదర్శి),గా శ్రీ వేలూరి రామకృష్ణరావు (అర్గనైజర్), ఎన్నికైనారు.

పత్రికలు ప్రజలు వేనోళ్ల ప్రశంసిస్తున్న అపూర్వమైన డిటెక్టివ్ తెలుగు చిత్రం!

5 వ వారం

చిత్రం ఆద్యంతం గీతాంజలి నాట్యాలు పద్మనాభం హాస్యాలు ప్రేక్షకులకు అనవసరమైన కాలక్షేపం ఇస్తాయి.... ఆంధ్రపత్రిక

తెలుగులో నిత్యనూతనమయిన మొదటి అపరాధ పరిశోధక చిత్రం వీలునామా ప్రేక్షకులను ఆకర్షించగల హంగు అమర్చి ఉన్నాయి. కర్ణపేయమైన సంగీతం, ఉత్కంఠభరితమైన యుద్ధాలు, భయంకర సన్నివేశాలు కలిసి విశిష్ట చిత్రంగా రూపొందించాయి. జనవాణి సమీక్ష వారపత్రిక

సంగీతం... నేపథ్య సంగీత ధ్వనులు..... చిత్రంలో సస్పెన్సుకు దోహదమిచ్చాయి. కృష్ణకుమారి వయ్యారం ఒలికించగా గీతాంజలి పాశ్చాత్య సాంప్రదాయ నృత్యాలు హుషారుగా చేసింది. డిటెక్టివ్ చిత్రాల అభిమానులు చూడతగ్గ చిత్రం..... జనభేరి

ఎక్కడా టెంపో తగ్గకుండా కథను నడిపిన తీరు చాలా బాగుంది. ఖుషీ కాలక్షేపానికి నప్పిపోయే చక్కని చిత్రం! విశాలాంధ్ర

YET APPROPRIATE AND NATURAL ACTING BY ALL THE ARTISTES AND THE EXCELLENT MUSIC HAVE IMPARTED A SMOOTH FINISH. THE PHOTOGRAPHY IS BRILLIANT. The Sunday Standard

ఆలయ ఫిల్మ్స్
వీలునామా
దర్శకత్వం: K. హనుమాన్‌చౌదరి రావు; నిర్మాత: M.K.రెడ్డి, T.V.రెడ్డి
మ్యూజిక్: గాయకులు: గీతాంజలి; సంగీత దర్శకుడు: జయలక్ష్మి పిక్చర్స్



50 రోజుల



ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
మనుషులు మమతలు
నిర్మాత పి.వి.సుబ్బారావు
దర్శకుడు ప్రత్యగాత్మ
నవయుగ విడుదల

Printed and Published for NageswaraRao Estates (Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone; Vijayawada 2667 & 2660.